ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
శుక్రవారం 10 మే 2024



వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 85 శాతం పోలింగ్ సాధించడమే లక్ష్యం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మే 9: ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పోలింగ్ నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 13వ తేదీ జరిగే పోలింగ్ నిర్వహణకు జిల్లావ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని 85 శాతం పైగా పోలింగ్ జరిగేందుకు ఓటర్లు ముందుకు రావాలన్నారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 72 గంటలు ప్రోటోకాల్ స్టార్ట్ అవుతుందని, అన్ని చెక్‌పోస్టులు విజిట్ చేసి డబ్బు, మద్యం, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. రాయచోటి పట్టణంలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ సరళి సీసీ టీవీ కెమెరా పర్యవేక్షణలో సాగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 11వ తేదీ సాయంత్రం 6గంటలకు ప్రచార కార్యక్రమాలు పూర్తిగా ఆపివేయాలని, 6 తర్వాత ఎటువంటి ప్రచారం నిర్వహించరాదన్నారు. 13వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, 6 గంటల వరకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారు. వివిధ పార్టీల ఏజెంట్లు ఉదయం 5.30కే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలో 80 శాతం పైగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నామని ఓటర్లు తమ వంతు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకుని ఎటువంటి గొడవలకు తావు లేకుండా ఓటు వేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోట్లు పెట్టి కొనేస్తున్నారు..!

- సర్పంచ్‌లకు రూ.2 లక్షలు.. ఎంపీటీసీలకు రూ.లక్ష
- నాయకుడి స్థాయిని బట్టి ధర
- పొట్టేళ్లు, కోళ్లు కోసి విందులు
- డబ్బులు వెదజల్లుతున్న వైసీపీ నాయకులు



(రాయచోటి-ఆంధ్రజ్యోతి): ప్రతి దానికీ ఓ రేటుంటుంది. కొనేయండి.. పదిహేను నిమిషాలు నాకు ఈ రైల్వేస్టేషన్ కావాలి.. ప్రయాణీకులను స్పెషల్ ఫ్లైట్‌లలో పంపించండి.. ఎయిర్‌పోర్టు లేకుంటే.. కార్లలో పంపించండి.. రైల్వేస్టేషన్ మాస్టర్‌ను రిక్వెస్ట్ చేయండి.. ఒప్పుకోకుంటే.. బెదిరించండి.. అవసరమైత చంపేయండి.. నాకు ఈ మీటింగ్ చాలా ఇంపార్టెంట్.. ఇది తెలుగు సినీ పరిశ్రమలో పెద్ద సూపర్‌హిట్ సినిమా అత్తారింటికి దారేది క్లైమాక్స్‌లో పవన్‌కళ్యాణ్, తన అనుచరులతో చెప్పే పవర్‌ఫుల్ సీన్.. అచ్చం ఇటువంటి పరిస్థితే జిల్లా అధికార పార్టీలో కనిపిస్తోంది. ఇప్పటికే ప్రజావ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో అధికార పార్టీలో చోటామోటా నాయకుల నుంచి పెద్ద పెద్ద నాయకులను సైతం ఓటమి భయం వెంటాడుతోంది. దీంతో ఎలాగైనా.. ఎంత ఖర్చు చేసైనా సరే ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. గత ఐదేళ్లుగా పంచాయతీలలో పైసా ఖర్చు పెట్టి పనులు చేయలేని సర్పంచులు ఇప్పటికే ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇందులో ఎక్కువ శాతం వైసీపీ వాళ్లే ఉన్నారు. వీళ్లంతా పార్టీపైన అలకబూనినట్లు సమాచారం. దీంతో చాలామంది ప్రచారంలో కూడా పాల్గొనడం లేదని తెలిసింది. జడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు సైతం తమ పదవీ కాలంలో ప్రభుత్వ నిధులతో కనీసం రూపాయి ఖర్చు చేసి పనులు చేపట్టలేదు. దీంతో ప్రజలతో పాటు స్వపక్షంలోని నాయకులే అసంతృప్తితో ఉంటే అసలుకే మోసం వస్తుందని గ్రహించిన పార్టీ పెద్దలు అత్తారింటికి దారేది..?ఫార్ములాను పాటిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. సర్పంచుకు రూ.2 లక్షలు, ఎంపీటీసీ సభ్యుడికి రూ.లక్ష, ఆయా నాయకుడి స్థాయిని బట్టి గ్రామ స్థాయి నాయకులకు రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు చెల్లిస్తున్నారు. వీళ్లే కాకుండా ఇంకా ముఖ్యమైన నాయకులు అయితే..ఫ్యాన్సీ అమౌంట్ ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ అధికార పార్టీ ఇలా కొనుగోలు చేస్తోందనే సమాచారం ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది.

సర్పంచుకు రూ.2 లక్షలు..

జిల్లాలో 501 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో 11 పంచాయతీలలో కేసులు కోర్టుల్లో ఉన్నాయి. దీంతో 2024లో 490పంచాయతీలకే ఎన్నికలు జరిగాయి. ఇందులో దాదాపు అన్ని స్థానాలూ అధికార వైసీపీనే కైవసం చేసుకుంది. చేతుల మీద లెక్కపెట్టే స్థాయిలో ప్రతిపక్ష టీడీపీ గెలుచుకుంది. సర్పంచులుగా గెలిచి దాదాపు మూడు సంవత్సరాలు అవుతోంది. ఈ మూడేళ్లలో సర్పంచులు ఎవరూ కనీసం లక్ష రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేయలేదు. ఇక ఎంపీటీసీ సభ్యుల పరిస్థితి చెప్పనవసరమే లేదు. దీంతో అసంతృప్తిలో ఉన్న గ్రామస్థాయి నాయకులను మచ్చిక చేసుకునేందుకు అధికార పార్టీ డబ్బుల ఎర వేసినట్లు ప్రచారంలో ఉంది. ఒక్కో సర్పంచుకు రూ.రెండు లక్షలు, ఎంపీటీసీ సభ్యుడికి రూ.లక్ష ఇస్తున్నట్లు ప్రచారంలో ఉంది. వీళ్లతో పాటు గ్రామంలో ఓటర్లను ప్రభావితం చేయగలిగే నాయకులకు కూడా డబ్బు ఇస్తున్నట్లు సమాచారం.

మంచినీళ్ల ప్రాయంలా డబ్బు పంపిణీ

అధికార పార్టీ ఈ ఎన్నికల్లో డబ్బు మంచినీళ్ల ప్రాయంలా ఖర్చు పెడుతోందని పలువురు పేర్కొంటున్నారు. నియోజకవర్గానికి దాదాపు రూ.50 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారనే ప్రచారం ఉంది. దీంతో జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ గ్రామ స్థాయిలో యువకులను ఆకర్షించేందుకు విచ్చలవిడిగా డబ్బు పెడుతున్నారు. ఆయా గ్రామంలో ప్రచారానికి వెళ్లడానికి ముందే.. అక్కడి స్థానిక నాయకులతో మాట్లాడి.. వాళ్ల చేతికి డబ్బు ఇచ్చి.. బళ్లారి డ్రమ్ములు, గజమాలలు, బాణాసంచా వంటివి ఏర్పాటు కోసం రూ.50 వేల వరకు ఇస్తున్నారు. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లిన అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘనస్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమం అయి పోయిన తర్వాత... మళ్లీ సాయంత్రం గ్రామం, వీధిలోని యువకులకు ఖర్చు పెట్టేందుకు కూడా డబ్బు సమకూర్చుతున్నట్లు ప్రచారంలో ఉంది. స్థానికంగా క్రియాశీలంగా ఉండే నాయకులకు ముందుగానే డబ్బు అందిస్తున్నారు. ఇదే పరిస్థితి జిల్లాలో దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఉంది.



డబ్బు ఖర్చు పెట్టకపోయినా...

ఎన్నికల్లో గెలుపు కోసం అధికార పార్టీ డబ్బును వెదజల్లుతుండగా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మాత్రం అంతగా డబ్బు ఖర్చు పెట్టకపోయినా ప్రజల్లో మాత్రం ఆ పార్టీకి స్పందన బాగా వస్తోంది. జిల్లాలో దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులతో పాటు పార్టీ కార్యకర్తలు డబ్బు కోసం ఆశపడకుండా టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. అధికార పార్టీ పోస్టల్ బ్యాలెట్లకు ఓటుకు రూ.2 వేల నుంచి రూ.2500 వరకు పంచినా అధికార పార్టీ వైపు ఓటర్లు మొగ్గు చూపలేదని తెలుస్తోంది.

కొర్లకుంటలో ఐటీ దాడులు

- రూ.1.24 కోట్ల నగదు, ఆస్తిపత్రాలు సీజ్
- వైసీపీ నాయకుడివంటూ ప్రచారం

ఓబులవారిపల్లె, మే 9: రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం కొర్లకుంటలో మండల వైసీపీ ఇన్‌చార్జి సాయికిశోర్‌రెడ్డి అనుచరుడు గంగాధర్ రెడ్డి ఇంటిపై బుధవారం రాత్రి ఐటీ అధికారులు దాడులు చేశారు. అతడి ఇంటిలో ఎటువంటి ఆధారాలు లేని రూ.1.24 కోట్ల నగదు, కోట్ల విలువ చేసే ఆస్తిపత్రాలు సీజ్ చేసినట్లు రైల్వేకోడూరు ఎన్నికల అధికారి లీలారాణి గురువారం తెలిపారు. గంగాధర్‌రెడ్డి వైసీపీ నాయకుడు సాయికిశోర్‌రెడ్డికి అనుచరుడని తెలుస్తోంది. కాగా ఈ నగదు ఎన్నికల కోసమే అతడి ఇంట్లో ఉంచారని మండలంలో ప్రచారం జరుగుతోంది. పక్కా సమాచారంతోనే అధికారులు దాడులు చేసి నగదు సీజ్ చేసినట్లు తెలుస్తోంది.

ములకలచెరువులో వైసీపీ శ్రేణుల దౌర్జన్యం

- భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- కేజీఎన్ కల్యాణమండపం వద్ద ఉద్రిక్తత
- ఇరువర్గాలకు నచ్చజెప్పి పంపిన పోలీసులు

ములకలచెరువు, మే 9: ములకలచెరువులో గురువారం వైసీపీ శ్రేణులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి స్నేహితుడు, టీడీపీ నాయకులు ఉన్న కేజీఎన్ కల్యాణమండపం వద్ద నానా హంగామా సృష్టించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా అక్కడికి భారీగా తరలిరావడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలిలా ఉన్నాయి. టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి స్నేహితుడు జనార్ధన్‌రావు, టీఎన్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామినాయుడులతో పాటు పలువురు టీడీపీ నాయకులు స్థానిక కేజీఎన్ కల్యాణమండలంలో వారం రోజులుగా బస చేస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం ఒక్కసారిగా వైసీపీ శ్రేణులు కల్యాణ మండపంలోకి చొరబడి టీడీపీ నాయకులకు చెందిన వాహనాలను



టీడీపీ నాయకులను వెనక్కి పంపుతున్న పోలీసులు



దాడులు చేసేందుకు వచ్చిన వైసీపీ శ్రేణులు

కాళ్లతో తన్నుతూ ఓటర్లకు పంచేందుకు నగదు తెచ్చారని హంగామా చేశారు. విషయం తెలుసుకున్న సీఐ మధు, ఎస్‌ఐ తిప్పేస్వామిలు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వైసీపీ శ్రేణులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వినలేదు. దీంతో పోలీసులు టీడీపీ నాయకులు ఉన్న గదులు, వాహనాలను తనిఖీ చేసినా ఏమీ దొరకలేదు. ఈ సమయంలో కల్యాణమండపం నుంచి బయటకు వెళ్తున్న టీడీపీ నేత కట్టా దొరస్వామినాయుడుపై దాడి చేసేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు మల్లికార్జుననాయుడు, పాలగిరి సిద్ధా, సాయినాథ్‌లతో పాటు భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుకు ఓవైపు వైసీపీ, మరోవైపు టీడీపీ నాయకులు, కార్యకర్తలు గుమికూడడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని ఏమీ అనకుండా తమను ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని చెబుతున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు కేంద్ర బలగాలు, పోలీసులు భారీగా వచ్చి ఇరువర్గాలను వెనక్కి పంపారు. అనంతరం ఎన్నికల అధికారులు మరోమారు వాహనాలను తనిఖీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



మృతి చెందిన గణపతిరెడ్డి, మంజునాథ (ఫైల్‌ఫోటోలు)



మదనపల్లె టౌన్, మే 9: వాటర్ ట్యాంకర్ డ్రైవర్ అతి వేగం ఇద్దరి ప్రాణాలను బలికొంది. బి.కొత్తకోట మండలం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీ దొడ్డికాడిపల్లెకు చెందిన చంద్రారెడ్డి కుమారుడు గణపతి (40)స్థానిక శ్రీవారినగర్‌లో నివాసం ఉంటూ అమ్మచెరువు మిట్ట వద్ద బాలాజీ టైల్స్ దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. అదే విధంగా కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు పంచాయతీ కాప్పల్లెకు చెందిన నారాయణప్ప కుమారుడు మంజునాథ (30) బాలాజీ టైల్స్ దుకాణం వద్ద ఆటో పెట్టుకుని డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం వీరిద్దరూ ద్విచక్రవాహనంలో పట్టణంలోని బెంగళూరు బస్టాండుకు బయలుదేరారు. స్థానిక టమోటా మార్కెట్ ఎదుట స్పీడ్‌బ్రేకర్ ఉండటంతో ద్విచక్రవాహనాన్ని నెమ్మదిగా నడిపారు. ఇంతలో ఓ వ్యక్తి వాటర్ ట్యాంకర్‌ను వేగంగా నడుపుతూ వెనుక నుంచి వచ్చి వారిని ఢీకొన్నాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గణపతి రెడ్డి, మంజునాథలను స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందించేలోపే మృతి చెందారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా గణపతిరెడ్డికి భార్య నాగవేణి, కుమార్తెలు ప్రణీత, రమ్యశ్రీ ఉండగా, మంజునాథకు భార్య పార్వతి ఉంది. ప్రమాద సమాచారం అందుకున్న కుటుంబీకులు ప్రభుత్వాస్పత్రికి చేరుకుని భోరున విలపించారు. ఇంటి యజమానులు మృతి చెందడం పట్ల వీరి కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.

అత్యంత ఎత్తులో పోలింగ్ స్టేషన్

- హార్సిలీహిల్స్‌లో 90 మంది ఓటర్లకు ఏర్పాటు

బి.కొత్తకోట, మే 9: రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ఎత్తులో ఉన్న పోలింగ్ కేంద్రంగా బి.కొత్తకోట మండల పరిధిలోని హార్సిలీహిల్స్‌లోని పోలింగ్ కేంద్రం రికార్డుల్లో నమోదైంది. ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన హార్సిలీహిల్స్ సముద్ర మట్టానికి 4,312 అడుగుల ఎత్తులో ఉంది. ఈ హిల్స్ మీద కేవలం 90 మంది ఓటర్లు ఉన్నారు. సీమలో అతి తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం ఇదే. తక్కువ ఓటర్లు ఉన్నప్పటికీ హిల్‌స్టేషన్, పర్యాటక కేంద్రం కావడంతో ఎన్నికల సంఘం ఇక్కడ పోలింగ్ కేంద్రానికి అనుమతి ఇచ్చింది. ఈనెల 13వ తేదీ ఇక్కడి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు, బీఎల్‌వో నరేంద్రబాబు ఆధ్వర్యంలో స్లిప్పుల పంపిణీ తో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు.



హార్సిలీహిల్స్‌లోని ప్రత్యేక పోలింగ్ కేంద్రం

రాజంపేటను జిల్లా చేయలేం

- అభాసుపాలైన జగన్ సభ
- అన్నమాచార్య కళాశాలను యూనివర్సిటీగా తానే చేసినట్లు వింతైన ప్రకటన
- పింఛా ప్రాజెక్టు 90 శాతం పూర్తయినట్లు పచ్చి అబద్ధం
- మెడికల్ కళాశాలను తీసుకొస్తామని కొత్త నాటకం
- ప్రజలకు సినిమా కష్టాలు చూపించిన పోలీసులు
- రోడ్లన్నీ అష్టదిగ్బంధం
- పెట్రోలు బంకులతో సహా మూసివేత
- సీఎం రాగానే వెనుదిరిగిన ప్రజలు
- ఎక్కడ చూసినా ఏరులై పారిన మద్యం



రాజంపేటలో సీఎం ప్రసంగం మొదలైన వెంటనే వెనుతిరిగిన ప్రజలు



బస్సులో నుంచి ప్రజలకు నమస్కరిస్తున్న సీఎం జగన్

రాజంపేట/రాజంపేట టౌన్, మే 9: రాజంపేటలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల రోడ్‌షో సందర్భంగా పాతబస్టాండులో ఏర్పాటు చేసిన ఎన్నికల సభ అభాసుపాలైంది. ఆయన సభలో చేసిన ప్రకటనలు రాజంపేట ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేశాయి. సీఎం సాయంత్రం వస్తారన్న అధికారిక ప్రకటనతో పోలీసులు గురువారం తెల్లవారుజాము నుంచే రాజంపేట పట్టణ ప్రజలకు చుక్కలు చూపించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మదనపల్లెను, రాజంపేటను, రాయచోటిని ఇలా వెళ్లిన ఊర్లనన్నింటినీ జిల్లా చేస్తామని చెప్పడం అది ఎన్నికల స్టంట్ తప్ప జిల్లాలు చేయడం అసాధ్యమని పేర్కొంటూ రాజంపేట ప్రజలను మరోసారి నిరాశపరిచారు. ఇటీవల రాజంపేటలో ఉన్న అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీగా మార్చారు. అయితే ఇది దేశంలోనే ఆదర్శ యూనివర్సిటీగా మారుస్తామని ఇది తామే చేశామని, ప్రైవేటు కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీగా మార్చిన సమయంలో ఇది ప్రభుత్వ యూనివర్సిటీగా తానే రూపకల్పన చేసినట్లు చెప్పుకోవడం విద్యావంతులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే రాజంపేటలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల 20 ఏళ్ల కిందటే ఏర్పాటైంది. ఆ కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీగా కళాశాల విజ్ఞప్తి మేరకు కేవలం పేరు మార్పు చేశారు. అదేదో తానే ఆ కళాశాలను కట్టించినట్లు, ప్రభుత్వం నుంచి నిధులిచ్చినట్లు, తానే దానిని రూపకల్పన చేసినట్లు దేశంలోనే దానిని ఆదర్శ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు చెప్పడం చాలా వింతైన విషయం. మరోపక్క పింఛా ప్రాజెక్టు పనులు 90 శాతం చేసినట్లు పేర్కొనడం హాస్యాస్పదమైన అంశం. అన్నమయ్య ప్రాజెక్టు తమ ప్రభుత్వం వస్తేనే పునర్ నిర్మిస్తామని చెప్పడం ముంపు ప్రాంతీయులను విస్మయానికి గురి చేసింది. అసలు ముంపు ప్రాంతీయుల ఈతిబాధల గురించి ఒక్క ప్రకటన కూడా సీఎం చేయకపోవడంతో ముంపు బాధితులు నిరుత్సాహానికి గురయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి అమరన్న, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి రాజంపేటలో మెడికల్ కళాశాలను కోరుతున్నారని వారి అభ్యర్థన మేరకు తమ ప్రభుత్వం వస్తే ఏర్పాటు చేస్తామని చెప్పడం కొత్త నాటకానికి తెరలేపినట్లైంది.

ప్రజలకు చుక్కలు చూపించారు

రాజంపేట వాసులకు జగన్ ఎన్నికల ప్రచారం చుక్కలు చూపించింది. ముఖ్యమంత్రి రాజంపేటకు సాయంత్రం 3 గంటలకు వస్తారని అధికారిక ప్రకటన వెలువడింది. దీంతో బుధవారం అర్ధరాత్రి నుంచే రోడ్లను పోలీసులు దిగ్బంధనం చేశారు. పట్టణంలో రోడ్‌షో ఉండటంతో బైపాసు రోడ్డుకు వాహనాలు మళ్లించారు. పట్టణంలో ఎటువంటి వాహనాలను తిరగనివ్వలేదు. ఎక్కడికక్కడే బారికేడ్లు, ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. పట్టణంలో ఆటోలు సైతం తిరగనివ్వలేదు. దీంతో మండుటెండలో ఆసుపత్రులకు, నిత్యావసర పనులకు, ఇతర అత్యవసర పనులకు వచ్చేవారు పడిన బాధలు అన్నీ ఇన్నీ కావు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణానికి రావాలనుకున్న ఇతర ప్రాంతీయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చంటి బిడ్డలు, ముసలివాళ్లు, మహిళలు మూటలను నెత్తిన పెట్టుకుని పొలోమంటూ జగన్ పెట్టిన ఇబ్బందులు ఒకవైపు.. భానుడి భగభగలు ఒకవైపు భరించలేక శాపనార్థాలు పెడుతూ నడిచివెళ్లారు. పట్టణంలో మద్యం ఏరులై పారింది. బైపాసు రోడ్డులో ఎక్కడ చూసినా వైసీపీ వారు ఇచ్చిన మద్యాన్ని తాగుతూ కార్యకర్తలు చిందులేశారు.

కరెంటు వైర్ల తొలగింపుతో అంధకారం

జగన్ రోడ్‌షో సందర్భంగా ఆర్‌ఎస్ రోడ్డులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి పాతబస్టాండు వరకు వ్యాపార సముదాయాలకు, ఇళ్లకు ఏర్పాటు చేసిన కరెంటు వైర్లను తొలగించారు. ప్రచారానికి అడ్డు తగులుతాయన్న ఆలోచనతో కరెంటు వైర్లను తొలగించడంతో ఆర్‌ఎస్‌రోడ్డులోని దుకాణదారులు, గృహస్తులు కరెంటు లేక అష్టకష్టాలు పడ్డారు. సాయంత్రం వరకు సభ జరగడంతో తిరిగి కరెంటును పునరుద్ధరించకపోవడంతో అంధకారంలో ఆర్‌ఎస్‌రోడ్డు ఉండిపోవడంతో ఆ ప్రాంతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా జగన్ ఎన్నికల సభ అని, సీఎం వస్తున్నారంటే మంచి జరగాలి కానీ ఇలా సమస్యలకు గురి చేయడం సబబా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం రాక.. ప్రజలు పోక...

డబ్బులిచ్చి పల్లెల నుంచి ఇతర ప్రాంతాల నుంచి ప్రజలను మధ్యాహ్నం 2 గంటలకు జగన్ కోసం బలవంతంగా ఏర్పాటు పాతబస్టాండుకు తరలించారు. కానీ సీఎం సాయంత్రం 4 గంటల సమయానికి సభాస్థలికి చేరుకున్నారు. చేరిన వెంటనే ప్రజలు అక్కడి నుంచి వెనుదిరిగారు. మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వెనువెంటనే ఆ ప్రాంతం నుంచి వెనుదిరిగిపోయారు. బలవంతంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వందలాది వాహనాల్లో తోలినా సభలో చాలా పలచంగా జనం కనిపించారు. వచ్చిన జనం కూడా సీఎంను చూసన వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. ఏదైమైనా సీఎం ఎన్నికల రోడ్‌షో, ఆయన ప్రసంగం రాజంపేటవాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. దీని ప్రభావం ఎన్నికల్లో వైసీపీకి గట్టిగా తగిలే అవకాశముంది. మూడు రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనుంది.





రాజంపేటలో సీఎం రాక సందర్భంగా అష్టదిగ్బంధనం

జనసేనకు బ్రహ్మారథం

● భారీగా టీడీపీలో చేరికలు ● వైసీపీ కోటలో టీడీపీ ప్రచారం

రైల్వేకోడూరు(రూరల్) మే 9: మండలంలో ఎన్డీఏ నాయకులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గురువారం మండలంలోని కే.బుడుగుంటపల్లె, అనంతరాజుపేటలో టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రూ. 4 వేల పెన్షన్, ప్రతి ఆడబిడ్డకు 1500 రూపాయిలు, బడికి వెళ్లె ప్రతి బిడ్డకు ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే అరవ శ్రీధర్‌ను గాజు గ్లాసు గుర్తుపై , రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిన కమలంగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కే.బుడుగుంటపల్లె నాయకులు సిద్ధేశ్వర, మణి, సుబ్బిరామిరెడ్డి, శేఖర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మైసూరివారిపల్లి సర్పంచ్ సంయుక్త పాల్గొన్నారు

పెనగలూరు: జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్, పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నల్లారిని గెలిపించాలంటూ స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈటమాపురంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ పి.రవి కుమార్, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పుచ్చకాయల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో, సిద్దవరంలో మాజీ సర్పంచ్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి లాయర్ రెడ్డయ్య, సింగారెడ్డిపల్లె పంచాయతీ కంబాలకుంట, బీసీ కాలనీల్లో మాజీ సర్పంచ్ మారంరెడ్డి లక్ష్మీనరసయ్య, మణికంఠ, జనసేన మండల అధ్యక్షుడు గొబ్బూరు హరి ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరాజు , అభ్యర్థి అరవ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పార్లమెంట్ అధ్యక్షుడు ఎం.యానాదయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు ఎం.మల్లికార్జున ప్రధాన కార్యదర్శి రెడ్డి కృష్ణరాయల్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కె. బాలకృష్ణ, కె.జయరామయ్య, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.కళ చంద్ర, సిద్దవరం నాయకులు గంగయ్య యాదవ్, జనార్దన్‌రెడ్డి, సి.యానాదయ్య, జి.నరసింహులు, గిరి విజయ భాస్కర్, ఈ. సుబ్బరాయుడు, శింగరెడ్డిపల్లె నాయకులు నరసింహ, పి.ఈశ్వరయ్య, పి.రాజేశ్, ప్రసాద్ పిచ్చయ్య, వై.లక్ష్మీనరసయ్య మండల టీడీపీ నాయకులు పుచ్చకాయల కృష్ణ గుండ్లూరు మహేంద్ర, జి.శివ కుమార్. పి.లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఎలగచర్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు జనసేన టీడీపీ బీజేపీ జెండాలు ధరించి గట్టువారిపల్లె తూర్పుపల్లె, ఈటిమాపురం, కంబాలకుంట, తిరుమలరాజుపేట, సిద్దవరం, పెనగలూరు తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

చిట్వేలి: స్థానిక బురందీన్ దర్గా వద్ద జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ప్రార్థనలు చేశారు. ఇంటింటా తిరుగుతూ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. జబర్దస్త్ సద్దాం బృందం నాగరాజు, పృథ్వి ప్రచారం నిర్వహించారు.. ముక్కా సాయి వికాస్ రెడ్డి మండల అధ్యక్షుడు కేకే చౌదరి మాట్లాడుతూ మాట్లాడుతూ వైసీపీకి కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. .

ఓబులవారిపల్లి: మంగంపేట కాపుపల్లి హరిజవాడ, అరుంధతివాడ, అయ్యపురెడ్డిపల్లె తదితర గ్రామాలలో బ్యాలెట్ నమూనాలో ఓటు వేసే విధానం వివరించారు. కూటమి అధికారంలోకి వస్తే మంగంపేట ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం రావలసిన పరిహారం, ఉద్యోగాలు వంటి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనుమల గుండం చంద్రమోహన్, కల్లా చలపతి, మండల మాజీ ఉపాధ్యక్షుడు గునిపాటి రాయుడు, గునిపాటి కిరణ్, బీజేపీ నాయకులు పులపత్తూరు రామసుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జనసేన నాయకులు మంగరపు నరసిహులు, గునిపాటి శివ, కోటూర్ మణి, నరదాస్ కృష్ణయ్య, కుప్పాలా నాగరాజు, కోటూర్ రమణ, తిరుమల శెట్టి శ్రీను, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట: మండలంలోని వత్తలూపు పంచాయతీ మల్లెంవారిపల్లి కొల్లం సోదరులు బ్రహ్మానందరెడ్డి, గంగిరెడ్డి స్వగ్రామం కావడంతో గతంలో కాంగ్రెస్ ఆ తరువాత వైసీపీ పార్టీలు మాత్రమే ప్రచారం చేసేవి. తొలిసారిగా టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి కోడలు ముక్కా శిరీష రెడ్డి కూటమి నాయకులతో కలిసి గురువారం ఆ గ్రామంలో ప్రచారం చేశారు. పోలీసుల ఆంక్షలను సైతం ధిక్కరించి పలువురు ప్రచారంలో పాల్గొన్నారు. గ్రంథాలయ మాజీ చైర్మన్ నూకల రమేష్ బాబు, జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి, కావేటి వెంకటసుబ్బయ్య, ముద్ద గంగిరెడ్డి టీడీపీ మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి వర్మ, జనసేన నాయకులు యమల శ్రీనివాస్, స్వర్ణ, టీడీపీ నాయకులు గాంధీ, సిద్దవటం సుబ్బరాయుడు, కొండేటి రమణ, పుసుపులేటి సుబ్బయ్య, నారాయణ నాయుడు, సి.చంద్రశేఖర్ నాయుడు, జగదీశ్వర్ రెడ్డి, సి.ఈశ్వర్‌రావు, వెంకటసుబ్బయ్య నాయుడు, కట్టికం మణి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీ వలసలు

ఓబులవారిపల్లె: మండలంలోని మంగంపేటలో బలమైన బంధు వర్గం ఉన్న వైసీపీ సీనియర్ నేత తల్లెం వెంకటరమణ రెడ్డి, చిన్నఓరంపాడు కమ్మపల్లికి చెందిన ఎన్ఆర్ఐ నాగినేని రమేష్‌నాయుడు టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండల మాజీ అధ్యక్షుడు తమ్మిద తిరుపాల్, సీనియర్ నాయకులు పున్నటి వాసుదేవ రెడ్డి, కోడూరు సీనియర్ నాయకులు గడికోట సుబ్బరాయుడు యువ నాయకులు జడల సతీష్ పాల్గొన్నారు.

రైల్వేకోడూరు(రూరల్) : మండలంలోని కుక్కలదొడ్డిలో ఉడుము శివ కుమార్‌రెడ్డి, నార్జాల శివ కుమార్ రాయల్ ఆధ్వర్యంలో ముక్కా సాయి వికాష్ రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అందరూ గాజు గ్లాసు, కమలం గుర్తులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబారు సుబ్రహ్మణ్యం, సాంబారు వెంకటసుబ్బయ్య, మోటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలి: మండలంలోని తుమ్మచట్లపల్లె, చిట్వేలిలో గురువారం 200 కుటుంబాలు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు, లాయర్ బాలాజీ, కొనిశెట్టి సుబ్బరాయుడు, మాదాసు నరసింహ, కాకర్ల నాగార్జున, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ఆకేపాటి వెంకటరెడ్డి, ఏదోటి రాజా, గుత్తి నరసింహ, నాగార్జున, కరీం బాషా, షబ్బీర్, అబ్దుల్లా, బొంతల నాగేశ్వరరావు, సుధీర్‌రెడ్డి, సురేంద్ర, మాదాసు శివ, చందు, చరణ్, రెడ్డయ్య, పెద్దూరూ రాజా, ప్రవీణ్, తేజ, పురం సురేష్, బీజేపీ నేత బాషూజీ, బాలకృష్ణ యాదవ్, నాగయ్య యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెంచలయ్య, అద్భుత్ కుమార్ పాల్గొన్నారు.

పెనగలూరు: మండలంలోని నల్లపురెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ లేబాక శ్రీనివాసుల రెడ్డి గురువారం తన అనుచరులతో కలసి టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో బలమైన నాయకుడుగా పేరున్న శ్రీనివాసులరెడ్డి టీడీపీలో చేరడంతో వైసీపీ ఓటు బ్యాంకుకు గండిపడినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయం కోసం తన అనుచరులతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



చిట్వేలిలో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్



కుక్కలదొడ్డి గ్రామంలో చేరిన వైసీపీ కార్యకర్తలు



ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన లేబాక శ్రీనివాసుల రెడ్డి



చిట్వేలిలో చేరిన నాయకులతో కూటమి నాయకులు



దర్గాలో ప్రార్థనల అనంతరం ప్రచారానికి వెళుతున్న జబర్దస్త్ సద్దాం బృందం



కే.బుడుగుంటపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ముక్కా రూపానంద రెడ్డి



పెనగలూరు: బైకు ర్యాలీ నిర్వహిస్తున్న యువత



ముక్కా శిరీషకు బ్రహ్మరథం పడుతున్న గ్రామస్తులు



సింగరెడ్డిపల్లె బీసీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న అరవ శ్రీధర్

13న రాయచోటి ప్రజలకు స్వాతంత్ర్యం

● టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



దిగువ అబ్బవరం గ్రామం ఇందుకూరుపల్లెలో ప్రజల సమస్యలపై ఆరాతీస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, మే 9: మే 13న రాయచోటి ప్రజలకు స్వాతంత్రం వస్తుందని టీడీపీ అభ్యర్థి మండిపల్లి ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఆయ న రాయచోటి పట్టణ పరిధిలోని పొదలపల్లెతో పాటు దిగువ అబ్బవరంలో ప్రచారం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి వైసీపీ అరాచకాలన, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తూ, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, కమలం గుర్తుపై ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 13న రాయచోటి ప్రజలకు స్వాతంత్రం వస్తుందన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కబంధ హస్తాల నుంచి నియోజకవర్గాన్ని కాపాడుకునేందుకు ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ నేతల దోపిడీకి గురికాగా మిగిలిన ప్రకృతి సంపద (ఇసుక, మట్టి)ను అయినా కాపాడుకుంటామనే నమ్మకంతో ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు నడుస్తున్నారని చెప్పారు. వైసీపీ హయాంలో ధ్వంసమైన సాగునీటి ప్రాజెక్టులు, ఇరిగేషన్ వ్యవస్థకు మళ్లీ మంచి రోజులు వస్తాయని రైతుల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగాలు వస్తాయనే భరోసాతో యువత టీడీపీకి అండగా నిలుస్తోందన్నారు. ఏ ఊరికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో ఎన్నికలకు ముందే విజయం సాధించినట్లుగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్ల శ్రీకాంత్‌రెడ్డి పాలనలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు, అరాచకాలు, కక్ష సాధింపులకు తెలుగుదేశం పార్టీ భారీ విజయంతో ముగింపు పడబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆయకులు, గ్రామ ముఖ్య నాయకులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాల ఏకరిల మద్దతు కూటమి అభ్యర్థులకే

సంబేపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా పాల ఏకరిల మద్దతు ఎన్డీఏకేనని ఆంధ్రప్రదేశ్ పాల ఏకరిల సంఘం నిర్మాత మద్దె వెంకట్రమణ తెలిపారు. గురువారం రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పాల ఏకరిలు టీడీపీకి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. అనంతరం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పాల ఏకరిల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లె మండలం పాల ఏకరిల సంఘం అధ్యక్షుడు కొండమర్ల రామచంద్రనాయుడు, వెంకటాద్రినాయుడు, రామాంజులు నాయుడు, బ్రహ్మయ్య నాయుడు, యర్రయ్యనాయుడు, శ్రీనివాసులు నాయుడు, చంద్రబాబునాయుడు, నరేశ్ నాయుడు, పలువురు పాల ఏకరి లు పాల్గొన్నారు.

ఎన్‌డీఏకే మాదిగల మద్దతు

రాయచోటి టౌన్: రాబోయే ఎన్నికల్లో మాదిగల మద్దతు కూటమి అభ్యర్థులకేనని ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. అన్నమయ్య జిల్లాలోని పలు గ్రామాల్లో ఎన్‌డీఏకు మద్దతుగా దళితులను ఏకం చేస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం ఆయన రాయచోటి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను వేరు వేరుగా కలిసి మాదిగల మద్దతును ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం రాబోయే ఎన్నికల్లో మాదిగలంతా టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిర ణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. గొడుగునూరు మునెయ్య మాదిగ, పచ్చారం బాలుమాదిగ, రాష్ట్ర కార్యదర్శి అల్లూరి వెంకట్రమణమాదిగ పాల్గొన్నారు.



రాంప్రసాద్‌రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న పాల ఏకరి సంఘం నేతలు



నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డితో ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నేతలు



లక్కిరెడ్డిపల్లె మండలంలోని రవీంద్రనగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సౌమ్యరెడ్డి

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

లక్కిరెడ్డిపల్లె: సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లె రామ్‌ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ఆయన మరదలు సౌమ్యరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని రవీంద్రనగర్ కాలనీలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి తండ్రి ప్రజలకు ఎన్నో ఏళ్లుగాసేవలు చేశారని, అప్పట్లో రాయచోటిని అభివృద్ధి చేసిన ఘనత మండిపల్లె కుటుంబానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీనాయక్, ఎంపీటీసీ సభ్యుడు మదన్‌మోహన్, కావలి అంజనేయులు, గురుస్వామి, వెంకటేసు, జడ్పీటీసీ సభ్యుడు రెడ్డెయ్య యాదవ్, సీర్ల సుధాకర్, వేమయ్య, గంగయ్య, మహిళలు పాల్గొన్నారు.

ప్రశాంత పోలింగ్‌కు సహకరించాలి

సిద్దవటం, మే 9 : ప్రజలు, రాజకీయ నాయకులు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. సిద్దవటం పోలీస్‌స్టేషన్ నుంచి ఎగువపేట, దిగువపేట వరకు పోలీస్ మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రాయచోటిటౌన్, మే9: మండల పరిధిలోని శిబ్యాల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను గురువారం రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్ రోజు ఘర్షణలు, దొంగ ఓట్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate	:	BALA SUBRAMANYAM SUGAVASI DOOR NO. 53/173, KOTHAPETA, RAYACHOTI – 516269 ANNAMAYYA DISTRICT, ANDHRA PRADESH
Name of the Political Party	:	TELUGU DESAM PARTY
Name of the Election	:	Legislative Assembly of Andhra Pradesh, General Elections - 2024
Name of the Constituency	:	125 - RAJAMPET ASSEMBLY

I **BALA SUBRAMANYAM SUGAVASI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents::

S. No.	Pending criminal cases			Details about cases of conviction for criminal offences	
	Name of the court	Case No. and status of case	Section (s) of Acts concerned and brief description of offence (s)	Name of Court & Date(s) of order (s)	Description of Offence (s) & punishment imposed
1.	Hon'ble Judicial First Class Magistrate, Rajampet	Crime No. 108/2024 Investigation pending Rajampet Urban Police Station. Crime stage	188 IPC , Conducted meeting on 04-04-2024 without any prior permission from the competent authority.	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note: (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in newspapers should be in font size of atleast 12

హ్యాండ్లూమ్ టెక్నాలజీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి(కలెక్టరేట్), మే9: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (వెంటగిరి తిరుపతి జిల్లా)లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్ అధికారి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండూమ్ టెక్నాలజీ వెంకటగిరి తిరుపతి జిల్లాలో 53 సీట్లకు, తమిళనాడులోని సేలంలో 12సీట్లకు కర్ణాటకలోని గదగ్‌లో 3 సీట్లకు మూడు సంవత్సరాల కోర్సులో ప్రవేశానికి ఈ నెల 1వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలి. వయస్సు జూల్ 1 నాటికి బీసీ లేదా జనరల్ కేటగిరి వారు 15 నుంచి 23 ఏళ్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి 25 ఏళ్లు మించకుండా ఉండాలి. ఇంటర్మీడియట్ ఎంపీసీ, ఇంటర్మీడియట్ టెక్స్‌టైల్స్ ఐటీఐ కోర్సుల్లో ఏదైనా ఒకదానిలో ఉత్తీర్ణులైన వారికి నేరుగా డీహెచ్‌టీటీ కోర్సులో రెండవ సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9399936872, 9866169908, 9010243054 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నల్లారితోనే రాజంపేట అభివృద్ధి

● మైనార్టీ నేత పఠాన్ ఫారూఖ్‌ఖాన్

రాయచోటిటౌన్, మే 9: రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్న రాజంపేట పార్లమెంట్ అభివృద్ధి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డితోనే సాధ్యమని రాయచోటి నియోజకవర్గ సీనియర్ మైనార్టీ నేత పఠాన్ ఫారూఖ్‌ఖాన్ అన్నారు. గురువారం ఆయన బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని దేశం కోసం, ధర్మం కోసం అనే నినాదంతో భారతదేశ ప్రగతిని ప్రపంచ దేశాల్లో గర్వంగా చెప్పుకునేలా ఎదగాలన్న ఆకాంక్షతో బీజేపీలో చేరానన్నారు. రాష్ట్ర ప్రజల తలరాతలు మారాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ నాయకుల అరాచకాలకు, అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలంతా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. రాజంపేట పార్లమెంట్‌లో అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

FORMAT C-1

(for Candidate to publish in Newspaprs, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme court in WP (Civil) No.536 of 2011(public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate	:	ARAVA SREEDHAR S/o ARAVA VENKATAIAH 4-106, AMRUTHAVARIPALLI, MUKKAVARIPALLI (POST) & PANCHAYAT, OBULAVARIPALLI (MANDAL), ANNAMAYYA DISTRICT- 516108, ANDHRAPRADESH
Name of Political Party	:	JANASENA PARTY
Name of Election	:	ANDHRA PRADESH ASSEMBLY ELECTIONS-2024
*Name of Constituency	:	127-KODUR (SC) ASSEMBLY CONSTITUENCY

I **ARAVA SREEDHAR** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief Description of offence(s)
01	J.F.C.M, RAILWAY KODUR	CC NO. 303 of 2021	Trial Stage	U/S. 323, R/W 34 I.P.C Arava Sreedhar (A2) along with others during the previous sarpanch election canvassed visiting the defacto complainant house abused him in vile language on Dt: 10-09-2021 at 8.30 P.M

(B) Details about cases of conviction for criminal offences

Sl No.	Name of Court & Date (s) of Order(s)	Description of offence (s) & punishment imposed	Maximum punishment Imposed
	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Name of the Constituency	Name of the Candidate	Pending Criminal Cases		Details about cases of Conviction for Criminal Offence		
		Name of Court Case No. & Status of the case(s)	Section of the Actconcerned & Brief description of offence (s)	Name of the court and Date of order	Description Offence(s) & Punishment imposed	Maximum punishment imposed
KODUR ASSEMBLY CONSTITUENCY	ARAVA SREEDHAR	J.F.C.M RAILWAY KODUR	U/S 323, R/W 34 I.P.C. Arava Sreedhar (A2) along with others during the previous sarpanch election canvassed visiting the defacto complainant house abused him in vile language on Dt:10-09-2021 at 8.30 P.M	not Applicable	not Applicable	not Applicable

క్లైమాక్స్‌లో సుగవాసి ప్రచారం



సుగవాసి బాలసుబ్రమణ్యంకు మంగళహారతులతో స్వాగతిస్తున్న మహిళలు

రాజంపేట, మే 9: ప్రచారం నిమిత్తం గురువారం మండలంలోని ఊటుకూరు చేరుకున్న సుగవాసి బాలసుబ్రమణ్యంకు మహిళలు మంగళహారతులు పట్టి, గజమాలలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మూడు రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే రాజంపేట ప్రాంత సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి మెడికల్ కళాశాలను నిర్మిస్తామన్నారు. అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పోలి సుబ్బారెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు నాగా సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుడారు సుబ్రమణ్యం నాయుడు, క్షత్రియ సంఘ నాయకులు పెంచల్‌రాజు, గ్రామ నాయకులు నామా హరి, చంగల్ రాయుడు, సుబ్బరాయుడు, సతీష్‌రాజు, జనసేన పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లెల శ్రీవాణి, మండలపార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్యానాయుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొండూరు శరత్‌కుమార్‌రాజు, గీతాంజలి వ్యవస్థాపకుడు ఎస్.వి.రమణ, జిల్లా తెలుగు మహిళ మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, వాసురాజు, సుబ్రమణ్యం, వేణుగోపాల్, బాల, సుధ, వెంకటస్వామి పాల్గొన్నారు.

మాజీ మంత్రి కుమారుడు విష్ణు ఇంటింటి ప్రచారం

సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి సి.రామచంద్రయ్య కుమారుడు యువనేత చెన్నంశెట్టి విష్ణుస్వరూప్, సీనియర్ టీడీపీ నేత ప్రముఖ న్యాయవాది సింగంశెట్టి కృష్ణకుమార్‌తో కలిసి ఈ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నంశెట్టి విష్ణుస్వరూప్ మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని, ఈ సమయంలో సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాజంపేట జిల్లా కావాలన్నా, అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి, మెడికల్ కళాశాల రావాలంటే చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలన్నారు. తన తండ్రి సి.రామచంద్రయ్య ఆదేశాల మేరకు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. కమలం గుర్తుపై ఓటువేసి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

కిచ్చగారి రామచంద్రయ్య టీడీపీలో చేరిక

రాజంపేట నియోజకవర్గ టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డి సమక్షంలో హత్యరాల దేవస్థానం మాజీ చైర్మన్ కిచ్చగారి రామచంద్రయ్య, పోలి నాయకులు కొట్టం రమణ, కిచ్చగారి రెడ్డయ్య, కొట్టం జయరాం, సింగమాల సుబ్బరాయుడు, రమణ, కొండగారి వెంకట రమణ, దళవాయి చెంగల్‌రాయుడు, కిచ్చగారి రెడ్డయ్య, ఊటుకూరు కృష్ణయ్య తదితరులకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేటలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అత్యధిక మెజారిటీతో గెలుపొందడానికి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఉమ్మడి కడప జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలిశెట్టి హరిప్రసాద్, కడప సీనియర్ టీడీపీ నాయకులు, శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల అధినేత టింబర్ డిపో శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంటు టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్రమణ్యంనాయుడు, మండల టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు నాగసుధాకర్‌రెడ్డి, ఊటుకూరు మాజీ సర్పంచ్ ఎం.ఎల్.నరసయ్య, పూల నరసింహులు, జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు కె.ఎస్.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మాన్ నగర్‌లో ముమ్మర ప్రచారం

రాజంపేట పట్టణం ఉస్మాన్‌నగర్‌లో మైనారిటీ నాయకులు గుల్జార్‌బాషా, కౌన్సిలర్లు శ్వేతారెడ్డి, మనుబోలు వెంకటసుబ్బయ్య, టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం బావమరిది మన్నూరు సునీల్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మల్లెల శ్రీవాణి, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు సంజీవరావు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, ఆ ప్రాంత నాయకులు, మైనారిటీలు పాల్గొన్నారు. సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ పరిధిలోని సుద్దగుంతల్ ఏరియా, హైదర్ నగర్, రెడ్డివారి వీధుల్లో మన్నూరు సునీల్, బీసీ నాయకులు మనుబోలు వెంకటసుబ్బయ్య, గంప శివ, షామ్యుల్ బాషా, వెంకటేష్, సునీల్, గడికోట గుల్జార్‌బాష, మల్లెల శ్రీవాణి, డాక్టర్ చెన్నూరు సుధాకర్ ప్రచారం చేశారు. నూనెవారిపల్లెలో ఈవీఎంలపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటర్లకు అవగాహన కల్పించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు కేటాయించిన రెండవ నెంబరుపై ఓటు వేయాలని బూత్ కన్వీనర్ హేమంత్ రాయల్, ఏనుగుల వంశీ, ఆకుల సాయి, పసుపులేటి నరసింహ, మురళి, రేవంత్ తదితరులు ఓటర్లకు ఈవీఎంలను చూపుతూ అవగాహన కల్పించారు. మన్నూరు, బలిజపల్లె, రామ్‌నగర్, రూరల్ ప్రాంతాల్లో గుగ్గిళ్ల చంద్రమౌళి, దంత వైద్యులు డాక్టర్ నవీన్, పట్టణ టీడీపీ అధ్యక్షులు డి.ఆర్.ఎల్ మణి తదితరులు సైకిల్ పాదయాత్ర చేస్తూ బాలసుబ్రమణ్యంకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

● వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు

సుండుపల్లి: రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంలను అఖండ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. గురువారం మడితాడు గ్రామ పంచాయతీలో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని, ప్రతి ఒక్క కుటుంబాన్ని కలిపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సమయం లేనందున ఎవరినైనా కలవలేకపోతే ఓటర్లు క్షమించాలని ప్రసాద్‌బాబు కోరారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన అన్న సుబ్రమణ్యం అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్ నాయుడు, రమేష్‌నాయుడు, ప్రసాద్‌రాజు, దామోదర్ నాయుడు, ప్రతాప్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శివారెడ్డి, యూనియన్ బాషా, అమర్‌నాథరెడ్డి, మాలేపాటి సురేష్‌నాయుడు, చంద్రశేఖర్ రాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మోహన్‌బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

150 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

మండలంలో గురువారం సుమారు 150 కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు వారికి కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జీ.రెడ్డివారిపల్లె పంచాయతీ కోనంకివాండ్లపల్లె, హరిజనవాడకు చెందిన 40 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మడితాడు గ్రామ పంచాయతీ చింతమేకల వడ్డెపల్లెకు చెందిన 50 కుటుంబాలు, రాయవరానికి చెందిన వైసీపీ నేత కరీంబాషాతో పాటు 40 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పింఛ ప్రాజెక్టు నీటి సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డిని కండువా కప్పి ప్రసాద్‌బాబు టీడీపీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు టీడీపీలో చేరారు. సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపు కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. రాజంపేటలో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్‌నాయుడు, బీసీ సాధికార సమితి రాష్ట్ర నాయకులు శివప్రసాద్‌నాయుడు, చప్పిడి రమేష్‌నాయుడు, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, ప్రసాద్‌బాబు, మాలేపాటి సురేశ్‌నాయుడు, హరి, వెంకట్రమణ, రామాంజులు, మడితాడు యూనియన్ బాషా, ఫయాజ్, మండల మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఆనంద్‌నాయక్, రెడ్డినాయక్, వేములయ్య, శివబాలయ్య, మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబునాయుడు, దామోదర్‌నాయుడు, అమృతయ్య నాయుడు, అసెంబ్లీ అధికార ప్రతినిధి కిరణ్, పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆంజనేయులునాయుడు, జనసేన మండల నాయకురాలు రెడ్డిరాణి, ఎంఆర్‌పీఎస్ నాయకుడు రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: టీడీపీని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం అని టీడీపీ మండల ఇన్‌చార్జి సుగవాసి శ్రీనివాసులు అన్నారు. రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, ఎంపీ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మండలంలోని నడింపల్లె, పోలుబుచ్చయ్యగారిపల్లె, చెర్లోపల్లె, పెద్దకొత్తపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ అరాచక పాలన పోవాలంటే టీడీపీకి ఓటు వేయాలని బడుగు బలహీన వర్గాలకు న్యాయం టీడీపీతోనే సాధ్యమని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సుగవాసి సాయిపవన్, కొమరా వెంకటనరసయ్య, బొబ్బిలి రాయుడు, గజ్జల నరసింహారెడ్డి, దిలీప్, సుబ్బారెడ్డి, మౌలాలి, బాబు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నందలూరు: మండలంలోని పొత్తపి, చింతకాయలపల్లె పంచాయతీలలో గురువారం నిర్వహించిన రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రచారానికి ప్రజలు నీరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్య, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిద్దవటం: రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలుగు యువత అధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. సిద్దవటం మండలంలో గురువారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి వేయించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజలు విసుగు చెందారని టీడీపీ గెలుపుకోసం ప్రజలందరూ వేయికళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



రాజంపేట మండలం ఊటుకూరులో బాలసుబ్రమణ్యంకు బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు



సుండుపల్లె మండలం కోనంకివాండ్లపల్లె గ్రామస్తులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ప్రసాద్‌బాబు



టీడీపీలో చేరిన హత్యరాల దేవస్థాన మాజీ చైర్మన్ కిచ్చగారి రామచంద్రయ్య, చిత్రంలో హరిప్రసాద్, టింబర్ డిపో శ్రీనివాసులు



నందలూరులో ప్రచారం చేస్తున్న బాలసుబ్రమణ్యం



రాజంపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న చెన్నంశెట్టి విష్ణు స్వరూప్



ఉస్మాన్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు గుల్జార్‌బాషా, మల్లెల శ్రీవాణి తదితరులు



రాయవరంలో మైనార్టీ నాయకుడు కరీంబాషాతో పాటు టీడీపీలోకి చేరిన మైనార్టీలు



ఒంటిమిట్టలో.. టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

జమ్మలమడుగు, మే 9: జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదురు సందులో బుధవారం కుట్టుమిషన్ రిపేరు షాపులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు మృతుడు జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామానికి చెందినవాడు. మూడు సంవత్సరాల నుంచి కుట్టుమిషన్ రిపేరు నేర్చుకోవడానికి వస్తున్నాడు. కాగా బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో షాపులో సెల్ మరచిపోయి వచ్చానని, అక్కడికి వెళ్లి రాత్రి అక్కడే ఉండి వస్తానని చెప్పి వెళ్లినట్లు మృతుడి తండ్రి షబ్బీర్, తల్లి ఫక్రుబీ తెలిపారు. కాగా వారి కుమారుడు ఉరి వేసుకుని మృతి చెందడంతో షాపు వద్దకు వచ్చి బోరున విలపించారు. పోలీసులు సమాచారం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు షాపులోని కడ్డీకి తాడుతో ఉరి వేసుకున్నట్లు పోలీసులకు తెలిపారు. వెంటనే పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు నిజంగా ఆత్మహత్య చేసుకున్నాడా ? లేక ఎవరైనా రాత్రి కొట్టి ఉరివేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని, ఉన్నతాధికారులకు పూర్తి వివరాలు తెలుపుతామని హెడ్‌కానిస్టేబుల్ ఖాదర్‌వలి తెలిపారు.





షాపు వద్ద గుమికూడిన బంధువులు, (ఇన్‌సెట్లో) మృతిచెందిన యువకుడు

మామపై అల్లుడు కొడవలితో దాడి

● మామకు గాయాలు : కేసు నమోదు

లక్కిరెడ్డిపల్లె మే 9: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన మామపై కొడవలితో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. సీఐ జీవన్ గంగనాథబాబు కథనం మేరకు.. రామాపురం మండలం అగ్రహారానికి చెందిన కృష్ణయ్య కూతురితో పాళెం హరిజనవాడకు చెందిన రాఘవకు మూడు నెలల కిందట వివాహమైంది. తన కూతురిని అల్లుడు ఇబ్బందులు పెడుతున్నాడన్న కోపంతో కృష్ణయ్య గురువారం లక్కిరెడ్డిపల్లెలోని అల్లుడి ఇంటికి వెళ్లి అల్లుడి చెల్లెలిపై దాడి చేశాడు. విషయం తెలుసుకున్న రాఘవ లక్కిరెడ్డిపల్లె మూడురోడ్ల కూడలిలో ఉన్న తన మామపై కొడవలితో దాడి చేయడంతో అతని చేతికి, కాలికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, రాఘవపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. తమ కూతురుపై దాడి చేశాడంటూ రాఘవ తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



గాయపడిన కృష్ణయ్య

యువకుడి ఆత్మహత్య

ఓబులవారిపల్లె, మే 9: మండలంలోని చిన్నఓరంపాడు పంచాయతీ భద్రావతి నగర్‌కు చెందిన యువకుడు జడ్పీ హైస్కూల్ బిల్డింగ్‌పైన పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. భద్రావతి నగర్‌కు చెందిన మడితొట్టి రామయ్య, పోలమ్మలకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం. మూడో కుమారుడు సుబ్బనరసయ్య(27) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. కాగా గురువారం గ్రామానికి పక్కనే ఉన్న చిన్నఓరంపాడు జడ్పీ హైస్కూల్ మిద్దెపైన పెట్రోలు పోసుకొని నిప్పంటించుకున్నాడు. మంటలు తాళలేక కిందకు దూకడంతో మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.



సుబ్బనరసయ్య(ఫైల్)

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి : ఏఎస్పీ

పెండ్లిమర్రి, మే 9: రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ ప్రజలకు తెలిపారు. గురువారం మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన మాచనూరు, చౌటిపల్లె, కొండూరు, తుమ్మలూరు, ఉలవలిపల్లె గ్రామాలను ఆయన సందర్శించారు. ఆయా గ్రామాలలోని ప్రజలతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప రూరల్ సీఐ నాగరాజు ఉన్నారు.



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

సీకేదిన్నె, మే 9: కడప-రాయచోటి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నంరాజు ఆదినారాయణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు సీకేదిన్నె సీఐ శివశంకర్‌నాయక్ తెలిపారు. సీఐ వివరాల మేరకు... కొలుములపల్లె కృష్ణాపురం గ్రామానికి చెందిన ఆదినారాయణ పని నిమిత్తం కడపకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా కొత్తరోడ్డు సమీపంలో వాటర్ ప్లాంట్ వద్ద లారీ ఆదినారాయణ బైకును ఢీకొంది. దీంతో అతనికి తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వేలూరు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువతి అదృశ్యం

కడప (క్రైం), మే 9: కడప నగరం ఎర్రముక్కపల్లెలో హాస్టల్‌లో ఉంటున్న ఓ యువతి అదృశ్యమైనట్లు వన్‌టౌన్ ఎస్ఐ రంగస్వామి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. నాయిని పల్లెకు చెందిన దాసరి రమ్యతేజ ఇంటర్ పూర్తి చేసుకుని ఎర్రముక్కపల్లెలో ఎంసెట్ కోచింగ్ తీసుకుంటూ హాస్టల్‌లో ఉంటోంది. బుధవారం మధ్యాహ్నం హాస్టల్ నుంచి బయటికి వచ్చి అదృశ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. యువతి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.


కడపలో గాలి మారుతోంది

సైకిలు వైపు జనం చూపు ● ఫ్యానుకు ఎదురుగాలి ● భూకబ్జాలు, దందాలతో విసిగిపోయిన జనం ● ఆస్తి, చెత్తపన్నుతో ఆగ్రహం

(కడప - ఆంధ్రజ్యోతి): కడప రాయలసీమకు నడిబొడ్డు. మత సామరస్యానికి ప్రతీక. ఎంతో చరిత్ర ఉన్న కడప అసెంబ్లీకి ఈ సారి జరగనున్న ఎన్నికలు హోరాహోరీగా సాగనున్నాయి. 20 ఏళ్లలో నాలుగు దఫాలుగా అటు కాంగ్రెస్, ఇటు వైసీపీ అభ్యర్థులకే జనం పట్టం కట్టారు. అయితే ఈసారి జనంలో మార్పు కనిపిస్తోందంటున్నారు. కడప గాలి మారి అది సైకిలు వైపు వీస్తోందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈసారి జగన్ పార్టీ ఫ్యానుకు ఎదురుగాలే వీస్తోంది. వైసీపీ ఐదేళ్లలో కడపలో అరాచకం చోటు చేసుకుంది. భూకబ్జాలు, దందాలు, గంజాయి, సెటిల్‌మెంట్ల అడ్డాగా మారింది. కనిపిస్తే ఎక్కడ కబ్జా చేస్తారోనని జనం ఖాళీ స్థలాల వద్ద కాపలా ఉండే స్థితికి వచ్చింది. దీంతో పాటు గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోంది. మళ్లీ గ్యాంగ్‌ల సంస్కృతి పురుడు పోసుకుంది. శాంతిభద్రతలు ప్రశ్నార్థకంగా మారాయి. దీంతో జనం మార్పు కోరుకుంటున్నారు. కడప అసెంబ్లీలో 13 మంది బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి మొదటి పర్యాయం మహిళా అభ్యర్థిగా ఆర్.మాధవీరెడ్డి, వైసీపీ నుంచి డిప్యూటీ సీఎం అంజద్‌బాషా మూడోసారిపోటీ చేస్తుండగా కాంగ్రెస్ నుంచి అఫ్జల్‌ఖాన్ పోటీ చేస్తున్నారు.

భూకబ్జాలు, దందాలమయం

జగన్‌పాలనలో కడపలో గతంలో ఎన్నడూ లేని విధంగా భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు గ్యాంగ్‌లకు అడ్డాగా మారింది. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయరు సురేష్‌బాబు వర్గీయులు పెద్దఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఓ సీఐని అడ్డుపెట్టుకుని వందల కోట్లు విలువ చేసే భూములు సెటిల్‌మెంట్లు చేశారనే విమర్శలున్నాయి. కడపలో ఖాళీస్థలం కనిపిస్తే వెంటనే వాలిపోయి ఈ స్థలం మాదంటూ దౌర్జన్యాలకు దిగిన సంఘటనలు కోకొల్లలుగా జరిగాయి. సుమారు రెండు వేల కోట్లువిలువైన భూములు ఈ ఐదేళ్లలో కబ్జాకు గురయ్యాయనే ఆరోపణలున్నాయి. భూ దందాల నేపథ్యంలోనే వైసీపీకి చెందిన శ్రీనివాసరెడ్డిని సెటిల్‌మెంట్లలో తేడాలు రావడంతో తెల్లవారక ముందే జరిగిన మర్డరు కలకలం రేపింది. అధికారంలోకి వైసీపీ వచ్చిన తరవాత తొలుత రాజంపేట బైపాస్‌రోడ్డులోని కియా మోటర్స్ కార్ల షోరూం సమీపంలోని పది కోట్లు విలువైన ప్రైవేటు స్థలంలోకి నకిలీ పత్రాలతో వైసీపీ సైన్యం ఎంటర్ అయి చుట్టూ ప్రహరీ కట్టింది. అడ్డు చెప్పిన వారిపై దాడులకు పాల్పడ్డారు. చివరికి సెటిల్‌మెంటు చేసుకున్నారు. ఇక రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలోనే ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నించగా బాధితులు ఎదురు తిరిగారు.



● మినిస్టరు కాలనీలో ప్రభుత్వ భూములు కూడా ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఈ కాలనీకి సంబంధించి ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. సాయిపేటలో బీఎస్ఎన్ఎల్ క్వార్టరుకు సంబంధించి స్థలాన్ని ఆక్రమించి లే అవుట్ వేశారని చెబుతారు. సాయిపేటలోనే ఎస్సీ ఎస్టీల భూములను ఆక్రమించి లేఅవుట్లను వేశారంటారు. పుట్లంపల్లెలో పది కోట్లు విలువైన భూమిని ఆక్రమించేశారు. ఇలా అక్కడ ఇక్కడ అని కాకుండా కడప నగరమంతా కబ్జాలమయమైంది. నలుగురు నేతలూ కడపను నలువైపులా పంచుకుని కేక్‌లా తినేశారు.

● చిన్నచౌకులో ఖాళీస్థలాలు ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఎప్పుడో పూర్వం నుంచి వచ్చిన ఆస్తులు ఇప్పుడు డిమాండ్ వచ్చింది. ఖాళీగా ఉండడం చూసి ఓ నేత అనుచరులు ఇది మాదేనంటూ ఆక్రమణలకు దిగుతున్నారు. దీంతో కబ్జాదారుల బారిన ఉండి కాపాడేందుకు ఖాళీస్థలాలకు వీఎల్‌టీట్యాక్స్ వేయించుకున్నారు. ఇక ఎర్రముక్కపల్లె ప్రాంతంలో ఓ నేత చెరబట్టారు. రాజంపేట బైపాస్‌లోని ఎంఆర్ఎఫ్ టైర్స్ పక్కన వంక స్థలం ఆక్రమించేశారు. ఇలా చుట్టూ సుమారు రూ. 2వేలకోట్లు విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయని చెబుతారు. ఎన్నికల ముందు లూప్‌లైన్‌కు వెళ్లిన ఓ సీఐని అడ్డుపెట్టుకుని సుమారు వందకోట్ల విలువైన భూముల మ్యుటేషన్ జరిగాయంటారు. ఆ సీఐనే కోటి రూపాయలు స్థలాన్ని రూ.20 లక్షలకు సెటిల్‌మెంటు చేసి వైసీపీ నేతలకు అప్పజెప్పారన్న విమర్శలున్నాయి.

వైసీపీ పాలన పన్నులమయం

ఆస్తి పన్ను పెంపును జనం తీవ్రంగా వ్యతిరేకించినా జగన్ సర్కారు అమాంతం పెంచేసింది. దీంతో పన్నులు అమాంతంగా పెరిగాయి. ఇది పట్టణవాసులపై తీవ్ర ప్రభావం పడింది ఇక వద్దు వద్దన్నా కూడా చెత్త పన్ను వసూలు చేస్తున్నారు. కడపలో ఎన్నడూ లేని విధంగా నీటి సమస్య నెలకొంది. ఉద్యోగ ఉపాధ్యాయ వాపార వర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరే కత ఉంది. కడప అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయిస్తామని చెప్పినా కేవలం నాలుగురోడ్లు, సర్కిళ్ల పునరుద్దరణకే పరిమితమైంది. దీంతో అటు యువత, ఉద్యోగులు వ్యాపారులు, విశ్రాంత ఉద్యోగుల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా రెండుసార్లు గెలిచినా ముస్లింలకు చేసేదేమీలేదంటారు. వక్ఫ్ ముస్లిం ఆస్తులు కబ్జాకు గురవడం ఆ వర్గంలో అసంతృప్తి ఉంది. ముస్లిం ఓట్లు గట్టెక్కిస్తాయని అంజద్‌బాషా గంపెడాశలు పెట్టుకున్నారు. మోదీ సర్కారు పార్లమెంటులో పెట్టిన ప్రతి బిల్లుకు జగన్ ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. ఇవన్నీ ముస్లింలకు తెలును. ఇప్పుడు కాంగ్రెస్ నుంచి పార్లమెంటుకు షర్మిల అసెంబ్లీ నుంచి అఫ్జల్‌ఖాన్ బరిలో దిగుతున్నారు. ముస్లిం మైనార్టీలు, క్రిష్టియన్లు కాంగ్రెస్‌కు సాంప్రదాయకఓటర్లు. అయితే ఇప్పుడు షర్మిలా రాకతో జిల్లాలో కాంగ్రెస్‌కు ఊపు వచ్చింది. మైనార్టీలకు న్యాయం జరిగేది కాంగ్రెస్‌తోనే అని బలంగా చెబుతోంది. దీంతో మైనార్టీ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా టీడీపీ గెలుపు తప్పద న్నట్లు విశ్లేషకులు వివరిస్తున్నారు.

నియోజకవర్గ స్వరూపం

ఓట్లు - 2,83,543
పురుషులు - 1,38,300
మహిళలు - 1,45,153
ఇతరులు - 90

సామాజిక వర్గాల ఓట్లు సుమారు

ముస్లిం 70వేలు
రెడ్లు 43వేలు
బలిజ - 32 వేలు
మాదిగ - 19వేలు
మాల - 18వేలు
వైశ్యులు 14వేలు
దూదేకులు - 17వేలు
యాదవులు - 10వేలు

టీడీపీ అభ్యర్థి బలాలు



రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, కడప ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి

● కడప అసెంబ్లీ నుంచి తొలిసారిగా మహిళ పోటీ చేస్తోంది
● మాధవీరెడ్డి 8 నెలలుగా కడపలో విస్తృతంగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడం
● ముక్కుసూటితనం, యాటిట్యూడ్‌తో జనాలకు త్వరగా కనెక్ట్ కావడం
● స్తబ్దుగా ఉన్న టీడీపీ కేడరులో జవసత్వాలతో జోష్ నింపడం
● డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, వైసీపీ వైఫల్యాలపై నేరుగా విరుచుకుపడే తీరు
● ఓటర్లను ఆకట్టుకోవడం
● వైసీపీ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కోవడం
● కేడరుకు భరోసా కల్పించడం
● తటస్థులు టీడీపీవైపు మళ్లేలా చూడడం
● బీజేపీ జనసేన పొత్తు.
● మహిళ కావడంతో తోటి మహిళల్లో విపరీతమైన సానుభూతి

బలహీనతలు

● 20ఏళ్లుగా కడపలో టీడీపీ గెలవక పోవడం.
● కేడరు చెల్లాచెదురైంది
● పార్టీ నేతలంతా సమన్వయంగా ముందుకు పోలేకపోవడం

డిప్యూటీ సీఎం బలాలు



ఎస్‌బీ అంజాద్ బాష, కడప ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి

● సొంత జిల్లా వాసి జగన్ ముఖ్యమంత్రిగా ఉండడం
● 2004 నుంచి ముస్లిం అభ్యర్థులే గెలుస్తుండడం
● బలమైన కార్యకర్తలు, నవరత్నాలు

బలహీనతలు

● ప్రభుత్వంపై ఉద్యోగ, వ్యాపార, నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత
● అంజద్‌బాషా కార్పొరేటరు, ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు సౌమ్యుడిగా పేరు.
● డిప్యూటీ సీఎం పదవి వచ్చిన తరువాత ఆయన వ్యవహార శైలిలో మార్పు రావడం
● తమ్ముడు, అల్లుళ్ల పెత్తనం ఎక్కువ కావడం
● భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు కడపలో తాగునీటి కోసం జనం అవస్థలు పడడం మైనస్‌గా మారింది
● సొంతంగా కేడరు లేకపోవడం
● కార్పొరేటరు నుంచే అభివృద్ధి పనుల్లో 8 శాతం కమీషన్లు తీసుకోవడం

ఓటరు ఐడీ కార్డు లేకున్నా ఓటెయ్యొచ్చు

● ఓటరు ఐడీ, ఓటరు స్లిప్పు ఒక్కటి కాదు



కలికిరి, మే 9: ప్రతి ఓటరుకూ గతంలోనే ఓటరు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఓటరుగా నమోదు కాగానే ఈ ఓటరు కార్డును నేరుగా ఎన్నికల కమిషన్ అధికారులే ఇంటికి పోస్టు ద్వారా పంపుతారు. పోలింగ్ రోజు ఓటు వేయడానికి ఈ ఓటరు ఐడీ కార్డు తప్పనిసరి. అయితే చాలా మంది దగ్గర ఓటరు ఐడీ కార్డు లేకపోవడంతో ఈ విషయంలో ఎన్నికల కమిషను కొన్ని వెసులుబాట్లు కల్పించింది. ఓటరు జాబితాలో పేరుండీ, ఓటరు కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా 12 రకాల ఐడీ కార్డుల్లో దేన్నైనా చూపించి ఓటెయ్య వచ్చు. గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్, ఉపాధి హామీ జాబ్ కార్డు, పాస్‌పోర్టు, బాంకు/పోస్టాఫీసు జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ పుస్తకం, కార్మిక శాఖ మంజూరు చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిష్టరు (ఎన్‌పీఆర్) స్మార్ట్ కార్డు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంటు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు జారీ చేసే సర్వీస్ ఐడీ కార్డు, అత్యవసర సమయాల్లో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ధృవీకరించే గుర్తింపు కార్డు, దివ్యాంగులకు జారీ చేసే ఐడీ (యూడీఐడీ)కార్డుల్లో ఏదైనా చూపించి నిరాటంకంగా ఓటెయ్య వచ్చు.

ఓటరు ఐడీ, ఓటరు స్లిప్పు ఒక్కటి కాదు



అయితే ఓటరు ఐడీ కార్డు ఓటరు స్లిప్పు ఒక్కటి కాదు. ఇవి రెండూ వేర్వేరయినవని గమనించాలి. ఈ రెండూ కూడా ఓటరు జాబితాలో పేరు నమోదైన వారికి మాత్రమే జారీ చేస్తారు. ప్రస్తుతం పోలింగ్‌కు ముందు బీఎల్వోలు అందజేస్తున్న ఓటరు స్లిప్పులు చెల్లుబాటు కావు. ఈ ఓటరు స్లిప్పులు ఓటరు జాబితాలో ఏ పోలిగ్ బూత్‌లో, ఏ వరుస సంఖ్యతో నమోదై వుందన్న విషయాన్ని పోలింగ్ సిబ్బంది సులభంగా గుర్తించడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఓటరు స్లిప్పులో కూడా ఓటు వేయ డానికి ఇది గుర్తింపు కార్డుగా ఆమోదించబడదని స్పష్టంగా ముద్రించి వుంది కూడా.

వలంటీర్ల ద్వారా ఓటరు స్లిప్పుల పంపిణీ

కలికిరి, మే 9: మండలంలో పలు చోట్ల వలంటీర్ల ద్వారా ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు. సంబంధిత బీఎల్వోలు మాత్రమే ఓటరు స్లిప్పులను ఇంటింటికీ అందజేయాల్సి వుంది. గ్రామాల్లో మాత్రం ఎక్కువగా ఇదే పద్ధతి అనుసరిస్తుండగా కలికిరిలో మాత్రం ఓటరు స్లిప్పుల పంపిణీకి బీఎల్వోదూరంగా వున్నారని ఆరోపిస్తున్నారు. తమ పరిధి వలంటీర్ల ద్వారా బీఎల్వోలు ఓటరు స్లిప్పులు పంపిణీ చేయించడంపై పలువురు ఆరోపణలు చేస్తున్నారు. వాస్తవానికి ఎన్నికల విధులకు వలంటీర్లను దూరంగా వుంచాలని ఎన్నికల కమిషన్ పదేపదే హెచ్చరిస్తున్నా ఇంటింటికీ స్లిప్పుల పంపిణీలో బీఎల్వోలు బద్ధకిస్తూ వలంటీర్లను పురమాయిస్తున్నారు. ఆరోపణలకు అనువుగానే వలంటీర్లు కూడా వరుసగా అందరికీ స్లిప్పులు ఇవ్వకుండా పార్టీల పరంగా వివక్ష చూపిస్తున్నారని విమర్శిస్తున్నారు. పట్టణంలో ఇలాంటి ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయి. స్థానిక రెవెన్యూ అధికారులు ప్రధాని పర్యటనలో నిమగ్నం కావడంతో బీఎల్వోలు నిబంధనలకు విరుద్ధంగా వలంటీర్లను రంగంలోకి దించారు. ఓటరు స్లిప్పులు లేకున్నా ఓటు వేయడానికి పెద్దగా అడ్డంకి లేకున్నా మరో రకంగా ఓటరు స్లిప్పులకు డిమాండు ఏర్పడింది. అభ్యర్థులు ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేసేటప్పుడు ఓటరు స్లిప్పులు చూపించిన వారికే అందజేస్తున్నారని తెలియడంతో వీటి కోసం ప్రజలు పరుగులు పెడుతున్నారు. పట్టణ ప్రాంతాలో స్లిప్పులను పంపిణీ చేయడంలో బీఎల్వోలు నిర్లిప్తంగా వుంటూ వలంటీర్ల ద్వారా పురమాయించడం నిబంధనలకు పూర్తి విరుద్ధమే కాకుండా అందరికీ సక్రమంగా పంపిణీ చేయడం లేదని చెపుతున్నారు. ప్రధానంగా కలికిరిలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తొందరగా స్లిప్పులు ప్రజలకు చేర్చాలని పలువురు కోరుతున్నారు.

జిల్లాలో ఓటర్లు 16, 27,356 మంది

మహిళలు 832070 ● పురుషులు 795071 ● ఇతరులు 215

కడప(కలెక్టరేట్)మే9: సాధారణ ఎన్నికలు -2024 మే 13న జరిగే ఎన్నికల్లో జిల్లాలో 16,27356 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పురుషులు 7,95,071, మహిళలు 8,32,070, ఇతరులు 215 మంది ఉన్నారు. కాగా మహిళా ఓటర్లు పురుషుల కంటే 37001 మంది అధికంగా ఉన్నారు. మహిళా ఓటర్లు ఈదఫా ఎన్నికల్లో అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి ఈనెల 14 అర్ధరాత్రి నాటికి ఫారం-6కు సంబంధించి 4 వేల పైచిలుకు మంది కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసున్నారు. వీరందరి క్రోడీకరించి అర్హులకు ఓటు కల్పించేందు కు ఎన్నికల సిబ్బంది కసరత్తు ముమ్మరం చేశారు. 25వతేదీన ఓటర్ల జాబితా ప్రకటన నాటికి జిల్లాలో 16.30లక్షల ఓటర్లు నమోదయ్యే అవకాశాలున్నాయి.

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
బద్వేలు	108522	109487	05	218014
కడప	136435	143313	90	279838
పులివెందుల	111070	117284	18	228372
కమలాపురం	99083	103487	34	202604
జమ్మలమడుగు	117295	124332	15	241642
ప్రొద్దుటూరు	119130	127040	48	246218
మైదుకూరు	103536	107127	5	210668
మొత్తం	**795071**	**832070**	**215**	**1627356**

అధికారులకు తెలిసే.....

విద్యుత్ స్తంభాలపై జగన్ స్టిక్కర్లు



పోరుమామిళ్ల, మే 9: ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలపై ఏ రాజకీయ పార్టీల నేతల స్టిక్కర్లు అంటించరాదని చెబుతున్నా వైసీపీ నేతల్లో మాత్రం మార్పు కానరావడంలేదు. మండలంలోని టేకూరుపేట పంచాయతీ సూరిశెట్టిపల్లె, కొట్టాలపల్లె గ్రామాల్లో కొన్ని భవనాలకు సిద్ధం స్టిక్కర్లు అంటించారు. అలాగే విద్యుత్ స్తంభాలను కూడా వదలకుండా వాటన్నింటిపై కూడా సిద్ధం స్టిక్కర్లు అంటించారు. శ్రీరామ్‌నగర్‌లో కొన్ని గృహాలకు జగన్ స్టిక్కర్లను అంటించారు. ఇంత జరుగుతున్నా మొబైల్ టీం కానీ, ఎన్నికల కమిషన్ వారు కానీ చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం.

బెదిరింపుల పర్వం.....

ఓటెయ్య రాదు.. ఏజెంట్లుగా కూర్చో రాదు

● వైసీపీ నేతలు బెదిరిస్తున్నారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు



కడప కలెక్టరేట్ ఎదుట తుపల్లె గ్రామస్తులు

మైదుకూరు, మే 9: మీరు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓట్లు వెయ్యొద్దు.. అలాని మీరు ఏజెంట్లుగా కూడా కూర్చోవద్దంటూ వైసీపీ నేతలు బెరిస్తున్నారని తువ్వపల్లె వాసులు కలెక్టర్ విజయరామరాజు, ఆర్వో చంద్రమోహన్, సీఐ మస్తాన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్సీలమైన మేమంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు, ఏజంట్‌గా ఉండేందుకు తగిన భద్రత కల్పించాలంటూ వారు ఫిర్యాదులో కోరారు. స్థానిక వైసీపీ నేతలైన ఊటుకూరు రఘురామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులైన ఏడుగురు మమ్మల్ని బెదిరిస్తున్నారంటూ వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. 128, 133, పోలింగ్ కేంద్రంలో మా ఓట్లు ఉన్నాయని, భద్రత ఇచ్చి, ప్రాణాపాయం నుంచి కాపాడాలంటూ వారు విన్నవించుకున్నారు.

తెలుసుకోండి.....

రేపటి నుంచి ప్రచారం పరిసమాప్తం

కలికిరి, మే 9: శనివారం సాయంకాలంతో ఎన్నికల ప్రచారం పరిసమాప్తం కానుంది. సోమవారం పోలింగ్ జరగనుండగా నిబంధనావళి మేరకు 48 గంటల్లోగా ఎన్నికల బహిరంగ ప్రచారాన్ని అభ్యర్థులు ముగించాల్సి వుంటుంది. దీంతో హోరెత్తిస్తున్న వాహనాల ద్వారా మైకుల్లో ఊదరగొట్టడం, బహిరంగ సభలు ఏర్పాటు, ర్యాలీలు తదితర వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సి వుంది. ఏపీలో నాలుగో విడతలో ఎన్నికలు ప్రకటించడంతో షెడ్యూలు ప్రకటించినప్పటి నుంచీ సుదీర్ఘ కాలం పాటు అభ్యర్థులు ప్రచారాన్ని సాగించారు. ప్రచారం ముగింపు గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థులు కూడా ప్రచారానికి ప్రాధాన్యత తగ్గించి ఇతరత్రా విషయాలపై దృష్టి సారిస్తున్నారు. పోల్ మేనేజ్‌మెంట్ ప్రక్రియలను తెరమీదకు తెస్తున్నారు. ఇందులో ప్రధానంగా ఓటర్లకు డబ్బు పంపిణీ వంటి అంశాలున్నాయి.

రెండు రోజులపాటు మద్యం షాపులు బంద్

పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు మద్యం షాపులను మూసేయాల్సి వుంటుంది. పోలింగ్ ముగిసిన అనంతరం మాత్రమే తిరిగి షాపులు అందుబాటులోకి వస్తాయి. అదే విధంగా ఓట్ల లెక్కింపు రోజు అంటే జూన్ 4వ తేదీ కూడా మద్యం షాపులకు విరామముంటుంది.


ఓటేశారా... ఇలా చూసుకోండి

మైదుకూరు, మే9: పోలింగ్ రోజున ఈవీఎంలో మనం ఏ అభ్యర్థికి ఓటు వేశామో వెంటనే చూసుకోవచ్చు. మనకు నచ్చిన అభ్యర్థికి వేసిన ఓటు సక్రమమేనా లేక క్రాస్ అయిందా అనే అనుమానాన్ని నివృత్తి చేసుకునే అవకాశాన్ని ఎలక్షన్ కమిషన్ కల్పించింది. ఓటరు వెరిఫేయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీ ప్యాట్) ద్వారా ఈ అవకాశాన్ని కల్పించారు. వేసిన ఓటును చూసుకునే అవకాశం కేవలం ఏడు సెకండ్ల సమయమే ఉంటుంది. అనంతరం వీవీప్యాట్ బాక్స్‌లో పడిపోతుంది. మనం వేసిన ఓటు పేపర్‌పై ప్రింట్ అవడంతో వీవీ ప్యాట్‌లో ఆ పేపర్ మనకు కనిపిస్తుంది.

నింగికెగిసిన టికెట్ ధరలు

● ఓటర్లను దోచుకుంటున్న వైనం
● కడప జిల్లాకు వచ్చేందుకు రెండువేలు పైమాటే
● లబోదిబోమంటున్న ప్రజలు





బద్వేలు రూరల్, మే 9: హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో కడప జిల్లా వాసులు వేలమంది నివసిస్తున్నారు. వివిధ వృత్తు ల్లోనూ, సాఫ్ట్‌వేర్ విభాగాల్లో, పీజీ కేంద్రాలు నడుపుతూ ఉంటున్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్వగ్రామాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఇందు కోసం హైదరాబాద్, బెంగళూరు నుంచి కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు, తిరుపతి, తదితర ప్రాంతాలకు బస్సుల్లో వెళ్లాలంటే ముందే టిక్కెట్లు బుక్ చేసుకుంటారు. ప్రస్తుతం ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్ నుంచి కడప, ప్రొద్దుటూరుకు రావాలన్నా సుమారు రెండువేలు ధర పలుకుతోంది. ఈధర కూడా ఏసీ స్లీపర్ క్లాస్ కాదుసుమా... సిట్టింగ్ బస్సుల్లోనే. ఇక స్లీపర్, ఏసీ తదితర బస్సుల్లో అయితే చెప్పవీలుకాదు. హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో లక్ష పైచిలుకు జిల్లా వాసులు పనిచేస్తున్నారు. వీరంతా ప్రస్తుతం 13వ తేదీన ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంత ప్రాంతాలకు రావాలని ఇప్పటికే అనేక మంది రైళ్లల్లో టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. రైళ్లలో టికెట్లు అమ్ముడుపోయి వెయిటింగ్ లిస్ట్ వందల సంఖ్యకు చేరుకుంది. దీంతో బస్సులకు మరింత డిమాండ్ పెరిగింది. ప్రైవేటు బస్సుల వారు ఇలా దోచుకుంటుంటే ఆర్టీసీ వారు మరో అడుగు ముందుకేసి స్పెషల్ బస్సుల పేరుతో నడుపుతూ వారు సైతం దోచుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు విమానయానాల్లో సైతం రానుపోను పది శాతం ధర తగ్గిస్తుంటే బస్సుల యజమానులు దోచుకునేందుకు సిద్ధమయ్యారు. దీంతో కొందరు ఓటర్లు స్థానికులకు చెప్పి వాహనాలు పంపమని కోరడం, మరికొందరు సొంత వాహనాల్లో రావాలనుకుంటున్నారు.



జిల్లా మొత్తం 140 సర్వీసులు

జిల్లాలోని ప్రధాన కేంద్రాల నుంచి హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రాంతాలకు 140 పైచిలుకు ప్రైవేటు బస్సులు నడుపుతున్నారు. సాధారణంగా అయితే వీటి టికెట్ల ధర రూ.800 నుంచి వెయ్యి వరకు ఉంటుంది. మరీ అన్‌సీజన్ అయితే రూ.500కు కూడా ఇందులో ప్రయాణించే వీలుంటుంది. అయితే ఎన్నికల సమయాన్ని ఉపయోగించుకుని టికెట్ ధర అమాంతం పెంచి రూ.2500 వరకు దోచేస్తున్నారు.

లబోదిబోమంటున్న సాధారణ ఓటర్లు

హైదరాబాదు, బెంగుళూరు నగరాల్లోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అంతో ఇంతో స్థిరపడ్డ వారు సొంత వాహనాల్లో జిల్లాకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ సాధారణ కార్మికునిగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునేవారు దాదాపు 2వేలకు పైబడి టికెట్ చెల్లించి స్వగ్రామాలకు చేరుకుని ఓటు వేయాలంటే బెంబేలెత్తుతున్నారు. కానీ ప్రైవేటు యాజమాన్యాలను కట్టడి చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇండిగో ఫ్లైట్ బంపర్ ఆఫర్

దేశంలో సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఇండిగో ఫ్లైట్ స్థాపించి 18 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఓటు వేసేందుకు వెళుతున్న వారి కోసం ఎక్కడి నుంచి ప్రయాణించినా టికెట్ ధరలో పది శాతం రాయితీ ఉంటుందని ఇండిగో యాజమాన్యం ప్రకటించింది. అయితే ఇక్కడ ఉన్న ప్రైవేటు బస్సు యాజమాన్యాలు మాత్రం ఓటరును దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఓటరుపై ఎటువంటి కరుణ చూపడంలేదన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఓటు వేసేందుకు జిల్లావాసుల ఆసక్తి

రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఇతర రాష్ట్రాల్లో ఉన్న కడప జిల్లావాసులు ఈ దఫా ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు ఆసక్తి కనబరు స్తున్నారు. అందుకు కారణం.. రాష్ట్రంలో ఐదేళ్లగా వైసీపీ పాలనలో అస్తవ్యస్తంగా ఉండడం, యువత కు ఉద్యోగ ఉపాధి లేకపోవడంతో తామంతా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని అంటున్నారు. ఈ దఫా ఎన్నికల్లో తమకు నచ్చిన పార్టీకి ఓట్లు వేయాలన్న ఆత్రుత వారిలో కనిపిస్తోంది. అయితే బస్ చార్జీల ధర వారిని ఇబ్బంది పెడుతోంది రాజ కీయ పార్టీల నేతలు స్పెషల్ బస్సుల ద్వారా ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఓటర్లను తరలించాలని సిద్ధపడుతున్నారు.

నాలుగు రోజుల్లో 2996 పోస్టల్‌బ్యాలెట్ ఓట్లు



పోస్టల్‌బ్యాలెట్ ఓట్లను వినియోగించుకుంటున్న ఉద్యోగులు

మదనపల్లె టౌన్, మే 9: మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నాలుగు రోజులుగా నిర్వహించిన పోలింగ్‌లో 3,050 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు గాను 2,996 ఓట్లు పోలయ్యాయి. తొలి రెండు రోజులు స్థానిక బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించగా, మిగిలిన రెండు రోజులు సబ్‌కలెక్టరేట్‌లో నిర్వహించారు. తొలి రోజున 1906 ఓట్లు, రెండో రోజు 701 ఓట్లు, మూడో రోజున, మూడో రోజున 188 ఓట్లు పోల్ కాగా చివరి రోజైన గురువారం 61 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కేవలం 54 మంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోలేదు.

తంబళ్లపల్లెలో: పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ గురువారంతో ప్రశాంతంగా ముగిసింది. చివరి రోజైన గురువారం 18 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఏఆర్వో బ్రహ్మయ్య తెలిపారు. తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1659 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటుకు దరఖాస్తు చేసుకోగా 1583 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొదటి రోజున 998 మంది, రెండో రోజున 498 మంది, మూడో రోజున 37 మంది, నాలుగవ రోజున 32 మంది, ఐదో రోజున 18 మంది మొత్తం 1583 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

ప్రధాని సహకారంతో రాజంపేట సమగ్రాభివృద్ధి

పీలేరు, మే 9: కలికిరిలో 'ప్రజాగళం' సభలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలతో రాజంపేట పార్లమెంటు సెగ్మెంట్ సమగ్రాభివృద్ధి జరిగి తీరుతుందని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు ఎన్‌డీఏ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కలికిరిలో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రధాని ప్రకటించిన కడప-బెంగళూరు వయా రాయచోటి, మదనపల్లె రైల్వే లైను కారణంగా ఈ ప్రాంత రవాణా, వ్యాపార, ఉద్యోగ, వాణిజ్య అవసరాలు మెరుగుపడతాయన్నారు. టమోటా క్లస్టర్ ఏర్పాటు వల్ల రైతులు, వ్యాపారులకు లాభం జరుగుతుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు కారణంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కలికిరి పారిశ్రామికవాడలో 'నిమ్జ్' స్థాపనకు ప్రధాని సానుకూలంగా స్పందించారని, దాని కారణంగా రాజంపేట పార్లమెంటు సెగ్మెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు అమలవుతాయన్నారు. తద్వారా ఈ ప్రాంత యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వలసలు వెళ్లాల్సిన దుస్థితి తప్పుదుందన్నారు. రాయలసీమ అభివృద్ధి పట్ల ఆయన ఎంతో చిత్తశుద్ధి ఉన్నారని, ఆయన స్ఫూర్తితో అభివృద్ధి, ప్రజాసేవా పరమావధిగా రాజకీయాలు సాగిస్తున్న తనను, కూటమి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన రాజంపేట పార్లమెంటు సెగ్మెంటులోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలపై శిక్షణ ఐపీఎస్‌లకు అవగాహన



ఎన్నికల నిర్వహణ గురించి తెలుసుకుంటున్న శిక్షణ ఐపీఎస్‌లు

మదనపల్లె టౌన్, మే 9: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, అధికారుల విధులు తదితర అంశాలపై 9 మంది శిక్షణ ఐపీఎస్ అధికారులకు మదనపల్లెలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీ నుంచి 9 మంది శిక్షణ ఐపీఎస్‌లు గురువారం సార్వత్రిక ఎన్నికల్లో పోలీసుల పాత్ర, ఎన్నికల నియమావళి, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుతో పాటు, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలెన్స్ టీమ్, ఎన్నికల ఖర్చులు లెక్కించే టీమ్, విధుల గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఎలా చేస్తారు. ఏదైనా గొడవలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలపై రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ శిక్షణ ఐపీఎస్‌లకు వివరించారు. వారం రోజుల పాటు ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఐపీఎస్‌లు మదనపల్లెలో ఉండనున్నారు.

టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

కురబలకోట, మే 9: టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మండలంలో జరిగింది. దీనికి సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ముదివేడు పంచాయతీ సాహెబులవారిపల్లెకు చెందిన మహబూబ్‌బాషా(30) సొంత పనుల నిమిత్తం ముదివేడు క్రాస్ వెళ్లి అక్కడ పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే యువకుడిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'రైతులకు, వ్యాపారులకు వ్యతిరేకం కాదు'

మదనపల్లె టౌన్, మే 9: టమోటా రైతులకు, వ్యాపారులకు తాము వ్యతిరేకం కాదని లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు హుసేన్‌బాషా, రోషన్, గంగాధర్‌లు తెలిపారు. గురువారం లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో వేలాది కుటుంబాలు లారీ రవాణాపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పెరిగిన డీజిల్ ధరలు, స్పేర్‌పార్ట్స్ ధరలు, ఫైనాన్స్ తదితర కారణాల వలన తాము లారీ అద్దెలను రూ.4వేల నుంచి రూ.5వేల వరకు మాత్రమే పెంచామన్నారు. కాని టమోటా మార్కెట్‌లో వ్యాపారులు స్థానిక లారీలను కాదని బయట నుంచి లారీలను తీసుకొచ్చి తమ పొట్టకొడుతున్నారన్నారు. తమ జీవనోపాధికి గండి కొడుతున్న బయట లారీలను అడ్డుకున్నామే కాని, రైతులకు నష్టం కలిగించే ఉద్దేశ్యం లేదన్నారు.

ఓటమి భయంతోనే వైసీపీ దాడులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మే 9:ఓటమి భయంతోనే వైసీపీ శ్రేణులు అనవసరంగా తమ వాళ్ళపై దాడులకు తెగబడుతున్నారని టీడీపీ, జనసేన. బీజేపీ కూటమి తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ శ్రేణులు ఓటమి తప్పదని భావించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని వచ్చేది కూటమి ప్రభుత్వమేనన్నారు. ప్రశాంత తంబళ్లపల్లె తన లక్ష్యమని తాను రాజకీయాల్లోకి వచ్చినప్పుడే చెప్పానన్నారు. అసాంఘిక శక్తులు చేస్తున్న అరాచకాలు ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ములకలచెరువు మండలం కుటాగులోళ్ళపల్లెలో తాగునీరు అడిగినందుకు ఎమ్మెల్యే భార్య ముందే నిండు గర్భిణిపై కాలుతో తన్ని దాడి చేసి రాక్షసులు, అంబోతులు మాదిరిగా వ్యవహరించారన్నారు. పెద్దమండ్యం మండలంలో కూడా టీడీపీ కార్యకర్తపై దాడి చేశారన్నారు. పోలీసు యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ నీడలో పనిచేస్తున్నారని జయచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. కుటాగుళ్ళపల్లె, పెద్దమండ్యం ఘటనలపై స్టేషన్ బెయిల్ కేసులు పెట్టి ఇళ్లకు పంపి ఈ అంబోతులను ఊర్లపైకి పంపుతున్నది పోలీసు వ్యవస్థేనన్నారు. పోలీసులపై నమ్మకం లేక కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గంలో వంద శాతం వెబ్ కాస్టింగ్ నడుమ పోలింగ్ జరుగుతుందన్నారు. దీన్ని జీర్ణించుకోలేక ప్రజలు ఓట్లేస్తే ఖచ్చితంగా టీడీపీ గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పడంతో ఓటమి భయంతో ఎమ్మెల్యే ఆగడాలను చేయిస్తున్నారన్నారు. పొరపాటున ప్రజలు ఫ్యానుకు ఓటేస్తే అదే ఫ్యానుకు మిమ్మిల్ని వారు ఉరి వేస్తారన్నారు. ప్రజలందరూ ఆలోచించి ఓటేసి తంబళ్లపల్లెలో జరుగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలను తరిమికొట్టాలని జయచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ ప్రచార సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు, పార్టీ పరిశీలకుడు నాగరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోతుల సాయినాథ్, టీడీపీ మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధా, బిల్డర్ రమణ, నారాయణస్వామి రెడ్డి, ఆనందరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, టీడీపీ నేతలు కట్టా దొరస్వామినాయుడు, గుత్తికొండ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఏ కూటమికి బీసీహక్కుల పోరాటసమితి మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న బీసీహక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడెంరాజశేఖర్

మదనపల్లె అర్బన్, మే 9: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికి బీసీహక్కుల పోరాటసమితి పూర్తి మద్దతు పలుకుతున్నట్లు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో మదనపల్లె టీడీపీ కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా సమక్షంలో తమ మద్దతను ప్రకటించారు. బీసీలను అన్ని విధాల ఆదుకుంటారనే నమ్మకంతో బీసీ హక్కుల పోరాటసమితి ఎన్‌డీఏ కూటమికి పూర్తి సహకారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. బీసీలు ఐక్యంగా ఎన్‌డీఏ కూటమి గెలుపు కోసం కృషి చేస్తుందని తెలిపారు. బీసీలు అధికంగా ఉన్న రాయలసీమ జిల్లాల నుంచి తమ ఓట్లును మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి. షాజహాన్‌బాషాకు సైకిల్‌పై, రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డికి కమలం గుర్తుపై ఓటర్లు తమ అమూల్యమైన ఓట్లను వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా సీఎంగా నారాచంద్రబాబును గెలిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామలింగయ్య, గురు మూర్తి, శేఖర్, సోము, నారాయణ, నాగూర్‌వలి, రాజన్న, శేఖ ర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

వాల్మీకిపురం, మే 9: వాల్మీకిపురం గ్రామ పంచాయతీలో వైసీపీకి చెందిన పలువురు నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని పునుగుపల్లెకు చెందిన వైసీపీ నాయకులు చింతల రామోదర్‌రెడ్డి, చింతల తిమ్మారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ఆరం రెడ్డి, సాగర్‌రెడ్డి, తదితరులు గురువారం టీడీపీలో చేరగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రాజేంద్రాచారి, రామాంజులురెడ్డి, చిన్నరెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.


జోరుగా కూటమి ప్రచారం



కలకడలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

కలకడ, మే 9:మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ప్రచారం జోరుగా సాగుతుంది. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేష స్పందన వస్తుంది. పట్టణాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడినవారు పల్లెలకు చేరుకొని వారికి తోడుగా వస్తున్నారు. అదే విధం గా రాజంపేట పార్లమెంట్, పీలేరు నియోజకవర్గాల రూపు రేఖలు మార్చే నాయకులైన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిలపై ఆదరణ చూపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో గుడిబండ, గంగాపురం పంచాయ తీలలో నాయకులు ధీరజ్ రెడ్డి, ఆనందరెడ్డి, పీరయ్య, ప్రసా ద్‌నాయుడు, అంజనేయులు, సుదర్శన్, శ్రీనివాసులు, మద్దిప ట్ల వెంకటరమణనా యుడు, చంద్రప్పనాయుడు, కోట రమణ నాయుడు, పీవీనాయుడు, రెడ్డెయ్య, మల్లిఖార్జున, బాలాజీ గౌడ్ పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థుల వితరణ



వెలుగు అనాథశరణాలయానికి వితరణ చేస్తున్న విద్యార్థులు

కురబలకోట, మార్చి 24: మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు మదనపల్లె పట్టణంలోని వెలుగు వృద్ధాశ్రమం అనాథశరణాలయానికి వితరణ చేశారు. గురువారం సోషల్ రెస్పాన్స్‌బుల్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ.25వేల విలువ చేసే ఫ్యాన్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ షాహీద్ సమీనాలు మాట్లాడుతూ తన వంతు సహాయసహకారాలు అందిస్తానన్నారు.

ముస్లింలకు చేదోడుగా ఉంటా

మదనపల్లె అర్బన్, మే 9: ముస్లింలకు చేదోడుగా ఉంటా నని మదనపల్లె కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బా షా పేర్కొన్నారు. గురువారం స్థానిక ముస్లింమైనార్టీల ఆత్మీ య సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ముస్లింలు అందరూ ఏకతాటిపై నిలిచి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు సైకిల్ గుర్తుపైనా, రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని కమలం గుర్తుపై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్రఅధ్యక్షుడు శ్రీరాంచిన బాబు, మైనార్టీనేత ఎస్ఏ మస్తాన్, నాగూర్‌వల్లి, షంషీర్, శివన్న, మత పెద్దలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

నిమ్మనపల్లి, మే 9: ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని మదనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. గురువారం అగ్రహారం పంచాయతిలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాజం పేట అధికార ప్రతినిధి ఆర్జేవెంకటేష్, మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ ఎంపీపీలు రెడ్డెప్పరెడ్డి, రామకృష్ణ, బీసీ అధికార ప్రతి నిధి లక్ష్మన్న, సర్పంచ్ రెడ్డెప్ప, మాజీ సర్పం చ్‌లు రాజన్న, రమణ, మల్లప్ప, మహమ్మద్‌రఫీ, శ్రీరాములు, మల్లికార్జున, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీకేపల్లెలో కాంగ్రెస్‌పార్టీ ప్రచారం

మదనపల్లె అర్బన్, మే 9: మదనపల్లె కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెలపవన్‌కుమార్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా జగన్‌కాలనీ, బీకేపల్లె, అమ్మచెరువుమిట్ట, తదితరప్రాంతాల్లో ఆయన భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. 13న నిర్వహించే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, లక్ష్మీపతి, సురేంద్రరెడ్డి, మస్తాన్, షంషీర్, నరేంద్రరెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

పెద్దతిప్పసముద్రం మే 9 : మండలంలోని తాడిగోళ్లపల్లెకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కడపల వెంకట్రాయప్ప ఆనారోగ్యంతో మృతి చెందాడు సమాచారం అందుకున్న తంబళ్లపల్లె కూటమి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి తండ్రి నారాయణరెడ్డి గురువారం కూటమి అభ్యర్థులతో కలసి వెంట్రాయప్ప భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు.

ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న రాటకొండ బాబు రెడ్డి

మదనపల్లి అర్బన్ మే 9 : ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం గురువారం టీడీపీ సీని యర్ నాయకుడు రాటకొండ బాబురెడ్డి, జనసేన రాష్ట్ర కోకన్వీనర్ రాందాస్ చౌదరీ విస్తృత ప్రచారం నిర్వహిం చా రు. ఈ సందర్భంగా రాటకొండ బాబురెడ్డి మా ట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటమినీ ఎన్నికల్లో ఓటర్లు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు . అందరూ ఐక్యంగా చంద్రబాబు నాయిడును గెలిపించి రాష్ట్రానికి ముఖ్య మంత్రిని చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి, హరిత ట్రేడర్స్ మేస్త్రీ చంద్ర, మాజీ సర్పంచ్ ఆర్‌కే శ్రీనివాసులు, ఉప సర్పంచ్ తాళగిరి తుమ్మల సుధాకర్, సహదేవ, హరి, సుధాకర్, రామి రెడ్డి, పోతబోలు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి..తంబళ్లపల్లిను అభివృద్ధి చేస్తా..!

- తంబళ్లపల్లె కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి



టీడీపీలో చేరిన దిగువపల్లి సర్పంచ్ వాసవి భర్త యుగంధర్‌రెడ్డి. తాండవాసులు

పెద్దమండ్యం, మే 9: ఎన్నికలలో ఆదరించి గెలిపించండి.. తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ తంబళ్లపల్లి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి వెల్లడించారు. పెద్దమండ్యం మండలంలో జయచంద్రారెడ్డి గురువారం దిగువపల్లి, సిద్దవరం, శివపురం, సి.గొల్లపల్లి గ్రామ పంచాయతీలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగుపెట్టుబడి కింది రూ.20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి టీడీపీ మేనిఫెస్టో అంశాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. కాగా జయచంద్రారెడ్డి సమక్షంలో దిగువపల్లి సర్పంచ్ వాసవి భర్త యుగంధర్‌రెడ్డితో పాటు ఆతని ఆధ్వర్యంలో తాండవాసులు తదితరులు, శివపురం ఎంపీటీసీ సభ్యుడు రుక్మాంగధరెడ్డి అనుచర వర్గీయులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షకుడు సురేంద్రయాదవ్, తంబళ్లపల్లి జనసేన ఇన్‌చార్జ్ సాయినాధ, జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు విశ్వనాధరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు జి. వెంకటరమణ, మండల జనసేన అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తంబళ్లపల్లి టీడీపీ ప్రచార పరిశీలికుడు సీడ్ మల్లికార్జున, కూటమి నేతలు భాస్కర్‌రెడ్డి, దత్తాత్రేయరెడ్డి, సిద్దవరం ప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, మైసూరి శ్రీనివాసులు, బిక్కా మధకర, గంగాధర, మనోహర్ నాయక్ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితర పాల్గొన్నారు.

జయచంద్రారెడ్డి గెలుపు కోసం కల్పనా రెడ్డి ప్రచారం



బి.కొత్తకోట, మే9: తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి గెలుపుకోసం ఆయన సతీమణి కల్పనారెడ్డి గురువారం బికొత్తకోటలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని కోటావూరు, రెడ్డివా రిపల్లె, బిళ్లూరివాండ్లపల్లె, కాండ్లమడుగు తదితర గ్రామాలలో తిరిగి ఇంటింటి తంబళ్లపల్లె నియో జకవర్గ ప్రజల బాధలు తీరాలంటే కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫేస్టోలోని సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు కరప త్రాలు పంచి ఓట్లను అభ్యర్థించారు. ఆమె వెంట స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. కాగా గుమ్మసముద్రం పంచాయతీ గండువారిపల్లెలో జయచంద్రారెడ్డి తండ్రి నారాయణరెడ్డి టీడీపీ గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించండి



ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

తంబళ్లపల్లె, మే 9: రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని తంబళ్లపల్లె టీడీపీ నాయకులు ఓటర్లను కోరారు. గురువారం కూటమి నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ అరాచకాలు, వైఫల్యాలను ఓటర్లకు తెలియచేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. తంబళ్లపల్లె పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగాలు రావాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి విజన్ ఉన్న నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డిని , కమలం గుర్తుకు ఓటేసి రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర, టీడీపీ యువ నాయకుడు శశిధర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేరిశీన, యూనిట్ ఇన్‌చార్జ్ నరసింహా, రమణ, తరుగుశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవ వేడుకలు



తెట్టులో రథాన్ని లాగుతున్న భక్తులు

కురబలకోట, మే 9: కురబలకోట మండలం తెట్టులో వెలసిన సంతాన వేణుగోపాల స్వామి వారి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన తిరుణాల గురువారం సాయంత్రం ముగిసింది. రథోత్సవ వేడుకల సందర్భంగా రథంలో వేణుగోపాల స్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలను శుభముహుర్తాన వేద పండితులు అధిష్ఠింపచేశారు. ఈ సందర్భం గా భక్తులు గోవింద నామస్మరణలతో మార్మోగుతూ రథాన్ని ముందుకు కదిలించారు. మధ్యాహ్నం కొంత దూరం వరకు లాగి నిలిపి సాయంత్రం మళ్ళీ రథాన్ని యథాస్థానానికి లాగారు. ఈ తిరు ణాలకు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటుగా కర్నాటకాకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కాగా గురువారం రాత్రి గరుడోత్సవ వేడుకలను నిర్వహించి స్వామి వారికి పూజలు చేశారు. తిరుణాలకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సిబ్బంది ఏర్పాట్లను చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన చాందినీ బండ్లను ఊరేగించి భక్తులు స్వామి వారిని దర్శించుకుని తలనీలాలను సమర్పించారు. తెట్టు మాజీ సర్పంచ్ కామకోటి ప్రసాదరావు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ బీసీసెల్ అధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, బాలకృష్ణ, , రామచంద్రా, వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి, బొగ్గు భాస్కర్, ఆలం, సదాశివ, సూరి, చంద్ర, వెంకటరమణారెడ్డి, సదాశివ, శ్రీనివాసులు, చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

మదనపల్లె టౌన్, మే9: మదనపల్లె జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు రోప్‌స్కిప్పింగ్ క్రీడాకారులను జ్ఞానాం బిక యజమాన్యం సన్మానించింది. ఈ సంద ర్భంగా శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఇటీవల నిర్వహించిన సౌత్ ఏసియన్ రోప్ స్కిప్పింగ్ పోటీల్లో నిఖిల్, జస్వంత్‌లు మన దేశం తరపున పాల్గొని మూడు బంగారు పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. నిఖిల్ రెండు, జస్వంత్ ఒక బంగారు పతకం సాధించారన్నారు. అనంతరం ఇద్దరు క్రీడాకారులను సన్మానించడంతో పాటు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి, పీడీ శరత్, రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు శిరీషా పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల ప్రచారం

కురబలకోట, మే9:మండలంలోని కనసానివారిపల్లె దిగు వబోయపల్లె తదితర గ్రామాల్లో టీడీపీ మాజీ మండల కన్వీనర్ జంగారాఘవరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. తంబళ్ళపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డిని, రాజంపేట పార్లమెంటరీ బీజేపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున, శ్రీనివాసులు, వెంకటరమణారెడ్డి, రెడ్డెప్ప, నరసింహులు, గంగాధర్, శివారెడ్డి, లోకేష్, బయ్యారెడ్డి పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: తంబళ్లపల్లె కూటమి అభ్యర్థి దాసరి పల్లె జయచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిలను గెలిపించాలని రంగసముద్రం టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. రంగసముద్రం విసనకర్రవాండ్లపల్లె, కొత్తసుబ్బరా యునిపల్లె తోట వారిపల్లె, బొంతవారిపల్లె, కాశేవాండ్లపల్లె, కుమ్మరవాండ్లపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు.

సమస్యలపై నిలదీస్తే సహించరు. విపక్షాల ఉనికిని భరించలేరు. ఇతర పార్టీ కార్యక్రమాలకు అధికారికంగా అనుమతులు ఇవ్వరు. కాదూ కూడదంటే వైసీపీ శ్రేణులు దాడులకు దిగతారు. వీరికి పోలీసులూ వత్తాసుగా నిలబడతారు. బాధితులపైనే కేసులు పెడతారు. మరోవైపు అభివృద్ధి జాడలూ కనిపించవు. ఇక్కడి పోలీసులు, అధికారులు అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా పెద్దిరెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారంటూ విపక్షాలు మండిపడుతుంటాయి. ఈ ఐదేళ్లలో పుంగనూరు నియోజకవర్గంలో సాగిన నియంతస్వామ్యమిది.

కథనం - పుంగనూరు

- ప్రతిపక్షాలపై దాడులు, అక్రమ కేసులు
- బాధితులపైనే కేసులు ఇక్కడి 'స్పెషల్'
- పెద్దిరెడ్డి కనుసన్నల్లో పోలీసులు, అధికారులు
- కనిపించని అభివృద్ధి జాడలు
- ఐదేళ్లలో ఇదీ పుంగనూరు ప్ర'గతి'

అరాచకం.. విధ్వంసం






నంజంపేటలో దాడికి కర్రలతో సిద్ధంగా ఉన్న వైసీపీ శ్రేణులు- నంజంపేటలోనే టీడీపీ శ్రేణులపై వైసీపీ వారు విసురుతున్న రాళ్లు (ఫైల్ ఫొటోలు)

పుంగనూరులో ప్రత్యర్థుల మీద, ప్రశ్నించినవారి మీద దాడులు చేయని రోజు, కేసు పెట్టని రోజు, అరెస్టు చేయని రోజు లేదు.

- పుంగనూరు ఘటనలపై ఇటీవల చంద్రబాబు చేసిన వ్యాఖ్యలివి

మీకు మళ్లీ ఓటెందుకెయ్యాలి?

'పరిశ్రమలకు శంకుస్థాపనలు చేసి ఒక్కటీ తేనందుకా? యువతకు ఉపాధి కోసం ఇతరులు మెగా జాబ్ మేళా పెడితే అడ్డుకున్నందుకా? సొంత డెయిరీ, పల్ప్ ఫ్యాక్టరీలతో పాడి.. మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించనందుకా? ప్రశాంత నియోజకవర్గాన్ని అరాచకంగా మార్చినందుకా? మీకు మళ్లీ ఎందుకు ఓటేయాలి' అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రజలు సంధించిన ప్రశ్నలివి.

'స్థానిక' ఎన్నికల్లో అరాచక ఏకగ్రీవాలు



పుంగనూరులో నామినేషన్లు వేయడానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో గేట్లు ఎక్కి దిగుతున్న తెలుగు మహిళా నేతలు (ఫైల్ ఫొటో)

2020 మార్చిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు అరాచకానికి పరాకాష్టగా పుంగనూరు చరిత్రలో నిలిచిపోతాయి. నియోజకవర్గంలో ఎక్కడా ప్రత్యర్థులు నామినేషన్లు వేయకుండా ఎన్నికల అధికారి కార్యాలయాల్లోనే ఉంటూ వైసీపీ శ్రేణులు అడ్డుకున్నారు. వీరికి పోలీసులూ సహకరించారు. నామినేషన్ల దాఖలుకు వైసీపీ అభ్యర్థులను మాత్రమే అనుమతించారు. టీడీపీ నేతలు ఆందోళనకు దిగి ధర్నాలు చేశారు. మొత్తంగా నియోజకవర్గంలోని అన్ని సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు సహా మున్సిపల్ కౌన్సిలర్లను సైతం ఇలా అధికార బలంతో ఏకగ్రీవం చేసుకున్నారు.

చల్లా బాబు రాకూడదంటూ..

2022 డిసెంబరు 30న సోమల మండలం పెద్దఉప్పరపల్లెలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి వెళ్తున్న టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి, పార్టీ శ్రేణులను సోమల దళితవాడ వద్ద దాదాపు 100 మంది వైసీపీ వారు అడ్డుకున్నారు. తమ గ్రామాలకు రాకూడదంటూ రాళ్లదాడితో కారు అద్దాలు పగలగొట్టారు. అక్కడ్నుంచి నంజంపేటకు చేరుకోగా.. అక్కడా అడ్డుపడ్డారు. టీడీపీ శ్రేణులు దీటుగా ఎదుర్కోవడంతో కొన్ని వాహనాలను పంపించేసి.. వెనుక వచ్చిన వాటిపై దాడి చేశారు. ఈ విషయం తెలిసి ముందు వెళ్లిన వాహనాలను ఆపగా, రాళ్లు, కర్రలతో వీరవిహారం చేశారు. పలు కార్లు, జీపులు ధ్వంసం కాగా పలువురికి గాయాలయ్యాయి. వైసీపీ నేతల ఫిర్యాదులతో బాధితులైన టీడీపీ నాయకులపైనే పోలీసులు కేసులు పెట్టారు.

మైనారిటీ యువకులపైనా వేధింపులు

నంజంపేట వద్ద గొడవకు సంబంధించి పుంగనూరు టీడీపీ నేత ఎస్.సుహేల్‌బాషాపై పోలీసులు కేసు పెట్టగా ఆయన హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. దీంతో పోలీసులు మరో కేసులో ఆయన పేరు లేకున్నా ఇతరుల జాబితాలో చేర్చి అరెస్టు చేశారు. పుంగనూరు, రొంపిచెర్లకు చెందిన ముస్లిం యువకులు, విద్యార్థులు, సంఘటనలో లేని 20 మందిని అరెస్టు చేసి పీలేరు సబ్‌జైలుకు రిమాండ్‌కు పంపారు.

● రొంపిచెర్లలో చల్లా బాబు జన్మదినం సందర్భంగా టీడీపీ శ్రేణులు వేసిన ఫ్లెక్సీలను వైసీపీ వారు చించేశారు. దీనిని ప్రశ్నించినందుకు రాళ్లు, సీసాలు, కర్రలతో దాడులకు దిగారు.

● చౌడేపల్లె మండల టీడీపీ అధ్యక్షుడు గువ్వల రమేశ్‌రెడ్డిపై పలుమార్లు వైసీపీ నాయకులు దాడులు చేశారు. ఇటీవల బోయకొండ వద్ద వైసీపీ వారే దాడి చేయగా బాధితుడిపైనే హత్యాయత్న కేసులు పెట్టి జైలుకు పంపారు.

టీడీపీ ఆఫీసు ఖాళీ చేయించి..



పుంగనూరు టీడీపీ కార్యాలయానికి అద్దెకిచ్చిన భవన యజమానికి నోటీసులిప్పించి నిబంధనల పేరుతో కూల్చివేస్తామని యంత్రాలనూ తీసుకొచ్చారు. దీంతో ఆ యజమాని 2022 నవంబరు 11వ తేదీన టీడీపీ కార్యాలయంలోని సామగ్రిని బయట పెట్టించి ఖాళీ చేయించారు.

498 మందిపై హత్యాయత్నం కేసులు

గతేడాది ఆగస్టు 4వ తేదీన మదనపల్లె నుంచి పుంగనూరు మీదుగా చంద్రబాబు పూతలపట్టు వెళ్లాల్సి ఉంది. చంద్రబాబును పుంగనూరులో అడుగు పెట్టనివ్వబోమంటూ టీడీపీ వారిని రెచ్చగొట్టేలా వైసీపీ నేతలు నిరసన ర్యాలీ చేశారు. ఈ క్రమంలోనే పుంగనూరు బైపాస్‌లో పెద్దఎత్తున మోహరించిన పోలీసులకు, టీడీపీ శ్రేణులకు మధ్య తలెత్తిన వాగ్వాదం.. రణరంగానికి దారితీసింది. ఈ ఘటనలో పలువురు టీడీపీ శ్రేణులకు, పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. టీడీపీ అభ్యర్థి చల్లా బాబు సహా 498 మందిపై పోలీసులు హత్యాయత్నం కేసులు పెట్టారు. పలువురిని జైళ్లకు పంపారు. మొత్తం 140 మందిపైన రౌడీషీట్లు తెరిచారు.

టీడీపీ కార్యకర్తల దుస్తులు విప్పించి..

చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు ఆయనకు మద్దతుగా శ్రీకాకుళం టీడీపీ కార్యకర్తలు పుంగనూరు మీదుగా కుప్పానికి సైకిల్ యాత్ర చేశారు. పుంగనూరు మండలం సుగాలిమిట్టలో వైసీపీ నేత, రౌడీషీటర్ చెంగలాపురం సూరి వీరిని అడ్డుకుని బట్టలు విప్పించారు. సైకిళ్లకున్న టీడీపీ జెండాలను తొలగించి, కిందపడేసి తొక్కి దాష్టీకానికి పాల్పడ్డారు.



టార్గెట్ రామచంద్రయాదవ్

● 2020లో సంక్రాంతి కానుకగా నియోజకవర్గ ప్రజలకు చీర, జాకెట్, క్యాలెండర్, డైరీ పంపిణీ చేయాలని రామచంద్రయాదవ్ తెప్పించారు. ఆయా మండలాల పోలీసులు ఈ వాహనాలను సీజ్ చేశారు. చీరల మధ్య కర్ణాటక మద్యం పంపిణీ చేస్తున్నారని కేసులు పెట్టారు.

● పుంగనూరులో 10 వేల మందికి ఉద్యోగాలు ఇప్పించాలని 500 ప్రముఖ ప్రైవేటు కంపెనీల ప్రతినిధులను తీసుకొచ్చి రామచంద్రయాదవ్ తన సొంతస్థలంలో మెగా జాబ్ మేళాకు ఏర్పాట్లు చేయగా పోలీసులు, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. యువతను వెనక్కి పంపేశారు.

● పాడిరైతులను పెద్దిరెడ్డి దోపిడీ చేస్తున్నారని సదుంలో రైతుభేరి సభకు మూడుసార్లు యాదవ్ ఏర్పాట్లు చేసుకున్నా పోలీసులు అనుమతించలేదు. హైకోర్టు నుంచి అనుమతి తీసుకున్నా శాంతిభద్రతల సమస్య అంటూ అడ్డుకున్నారు.

యాదవ్ ఇంటిపై దాడి



పదేపదే తన సభలను పోలీసులు అడ్డుకోవడంతో పెద్దిరెడ్డిపై రామచంద్రయాదవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో 2023 డిసెంబరు 4వ తేది రాత్రి ఆయన ఇంటిపై 300 మందికిపైగా చుట్టుముట్టి రాళ్లదాడికి దిగారు. ఫర్నిచర్, ఆరు వాహనాలు, ఆస్తులను ధ్వంసం చేశారు.

బీసీవై నేతను చెప్పుతో కొట్టిన సీఐ



చదళ్లలో బీసీవై పార్టీ ధర్మ పోరాట సభ పెట్టగా ముందురోజే ఏర్పాట్లను పోలీసులు తొలగించారు. యాదవ్‌ను అరెస్టు చేయాలని ప్రయత్నించారు. అనుచరులు అడ్డుకోగా అప్పటి గంగవరం సీఐ కృష్ణప్రసాద్ ఓ నాయకున్ని చెప్పుతో కొట్టారు. పలువురిని అరెస్టు చేశారు.

● పార్టీ వలంటీర్లు, శ్రేణులకు గోడ గడియారాలు, కిట్లు ఇవ్వాలని బిల్లులతో తెప్పించినా పుంగనూరు, తిమ్మికృష్ణాపురంలో ఉన్న గడియారాలను పుంగనూరు, చౌడేపల్లె సీఐలు రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి సీజ్ చేసి కర్ణాటక మద్యం ఉన్నట్లు కేసులు పెట్టారు.

● మంత్రి పెద్దిరెడ్డి స్వగ్రామం సదుం మండలంలోని ఎర్రాతివారిపల్లెకు గతనెల 29వ తేది రామచంద్రయాదవ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. పెద్దిరెడ్డి ఊరికే వస్తావా అంటూ వైసీపీ శ్రేణులు రాళ్లు, కర్రలతో 17 వాహనాలు ధ్వంసం చేసి, ఐదు వాహనాలు దహనం చేసి.. 20 మందిని గాయపరిచారు. రామచంద్రయాదవ్ పోలీస్‌స్టేషన్‌లో ఉండగానే ఆయనపైకి వైసీపీ శ్రేణులు చొచ్చుకుని వచ్చారు. పోలీసుల ముందే ప్రచార రథాన్ని కాల్చేశారు. ఇక్కడా.. రామచంద్రయాదవ్‌పైనే పోలీసులు హత్యాయత్నం కేసులు పెట్టారు.

బీఎంయూలు మూసేసి..

వైసీపీ రాగానే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జోక్యంతో సోమల, చౌడేపల్లెలోని రెండు బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు (బీఎంసీయూ) మూతపడ్డాయి. ఇప్పుడు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబానికి చెందిన శివశక్తి డెయిరీ తప్ప ఇతర ప్రైవేటు డెయిరీలు ఏవీ లేవు. ఈ డెయిరీ గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని, బయటి డెయిరీ వాహనాలను అనుమతించడం లేదని గతంలో కొందరు రైతులు పాలను కింద పోసి నిరసన కూడా తెలిపారు. ఈ డెయిరీ వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతులు ఆవుల్ని విక్రయించేశారు.

● సదుంలో మంత్రికి చెందిన పీఎల్ఆర్ ఫుడ్స్ పల్ప్ ఫ్యాక్టరీలో మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నారు. బయటకీ చెప్పలేక రైతులు తమ కష్టానికి ఫలితం లేదని ఆవేదన చెందుతున్నారు.



సోమలలో మూతపడిన బీఎంయూ


ప్రభుత్వానికి రూ.100 కోట్ల జరిమానా

పుంగనూరు మండలం నేతిగుట్లపల్లె, సోమల మండలం ఆవులపల్లె వద్ద పెద్దిరెడ్డి నిర్మిస్తున్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఆదేశాలు ఉల్లంఘించారని.. ప్రాజెక్టుల నిర్మాణం వెంటనే ఆపాలని, రూ.100 కోట్లు జరిమానా చెల్లించాలని ఎన్జీటీ సంచలన తీర్పునిచ్చింది. దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లగా రూ.25 కోట్లు డిపాజిట్ చేసి పనులు ఆపాలని ఆదేశించింది. ముంపు బాధితులకు ఒక్క రూపాయి పరిహారం ఇవ్వకుండా 80 శాతం పనులు మాత్రం చేశారు.

ఒక్క పరిశ్రమా తేలేకపోయారు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. ఆయన కుమారుడు, ఎంపీ మిథున్‌రెడ్డి వైసీపీలో కీలక నేతలు. అదేదీ పుంగనూరు అభివృద్ధిలో కనిపించదు. వీరిద్దరూ కలిసి పుంగనూరు మండలం ఆరడిగుంట వద్ద పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మూడు కంపెనీలకు శంకుస్థాపనలూ చేశారు. కానీ, ఇంతవరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రభుత్వం మంజూరు చేయలేదు. ఒక్క పరిశ్రమా రాలేద. వీటికే అతీగతీ లేకుంటే ఎన్నికల ముందు గోపిశెట్టిపల్లెలో పెప్పర్ మోషన్ ఎలక్ట్రికల్ బస్సులు, ట్రక్కుల తయారీతోపాటు అనుబంధంగా 2వేల ఎకరాల్లో పరిశ్రమలంటూ ఎన్నికల ముందు హడావిడి చేశారు. భూములు ఇవ్వడానికి రైతులు నిరాకరించారు. వీరిని నిర్బంధించి మరీ కంపెనీ ప్రతినిధులతో భూపరిశీలన చేయించారు. అక్కడితో ఆ కథ ముగిసింది.

ఏనుగుల నియంత్రణలో విఫలం



చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల మండలాల్లో ఏనుగులు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఒక్కోసారి రైతుల ప్రాణాలూ పోతున్నాయి. అటవీశాఖ మంత్రిగా ఉండీ వీటి నియంత్రణకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అడవుల చుట్టూ కందకాలు తవ్వించడం, సోలార్ విద్యుత్ కంచె లాంటివి ఏర్పాటు చేసినట్లయితే వీటి బెడద తప్పేది.

విచ్చలవిడిగా కర్ణాటక మద్యం విక్రయాలు

పుంగనూరు మండలానికి కర్ణాటక సరిహద్దు కేవలం రెండు కిలోమీటర్లలో ఉంది. దీంతో అడ్డూ అదుపు లేకుండా కర్ణాటక మద్యం తరలిస్తూ వైసీపీ నాయకులు రూ.లక్షలు సంపాదిస్తున్నారు. సారా, గంజాయి కూడా లభ్యమవుతోంది. పోలీసులు, ఎస్ఈబీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు.

● పెద్దిరెడ్డి అనుచరులు ఇష్టారాజ్యంగా చెరువుల్లో మట్టి తవ్వేస్తున్నారు. లోయలను తలపించే చెరువులతో తమకు నష్టమని రైతులు అడ్డుకున్నా.. నిరసన తెలిపినా అధికారులు పట్టించుకోలేదు. ఇక గుట్టలనూ తవ్వి మట్టి తరలిస్తున్నారు. ఈ తవ్వకాలకు అనుమతి లేదని వివరణ ఇచ్చే అధికారులు.. వాటిని ఆపింది లేదు.

● అట్టుంటది మాతోని

మీకెట్టా ఇస్తారో నేను జూడనా!



'నీకిచ్చినారా.. అయితే మేమేం జేసినాం? నీగ్గూడా ఎట్టా దక్కతాదో జూస్తాం..' అంటా రగిలిపోతా వుండారు కుప్పం ఓటర్లు. 'నాకు దక్కకుంటే పీడాపాయ. నీకుమాత్రం దక్కనియ్యనుగాక.. దక్కనియ్యను' అని శపథం చేసి మరీ తీసుకున్నోళ్లను, అధికార పార్టీవోళ్లను రచ్చకీడస్తావుండారు. బుదారం రేత్తిరి కుప్పం మున్సిపాలిటీలో అధికార పార్టీవోళ్లు ఓటర్లకు తలా నాలుగు ఎయ్యిలు పంచకుంటా వొచ్చినారు. అదీ ఓల్లకు అనుకూలమైన యాపై శాతం మందికే పంచాలని పెద్ద నాయకులు రూలు పెట్టినారంట. అందుకని ఒకింటికి పంచితే, ఆ పక్కింటికి కాసులు అందలా. ఒకాయమ్మ ఒడిలో కాసులు నిండితే, ఇంకొకాయమ్మకు ఒట్టిచెయ్యి చూపతా వొచ్చినారంట. అంతా బాగానే జరిగింది కానీ, భైరగానిపల్లి దెగ్గిరికి వొచ్చేసరికి ఈ యాపై శాతం మందికి పంపిణీ కత తిరగబడింది. అక్కడ ఒకే కుటుంబరానికి చెందిన మూడునాలుగుమంది మనుషులు పెళ్లిళ్ల పేరంటాళ్లు చేసుకోని ఏరేపొయ్యి మూడునాలుగు ఇళ్లల్లో కాపురాలు జేస్తావుండారంట. ఆ ఇళ్లల్లో ఒకింటికాడికి ఎల్లిన అధికార పార్టీ మనుషులు, ఓటరుకు నాలుగు ఎయ్యిలు వొంతున కాసులు పంచినారంట. ఆ పక్కింటోల్లు చూస్తానే ఉండారుగానీ, ఒక్క పైసా గూడా ఇదల్చలేదంట. అప్పుటికీ ఆ ఇంటోల్లు నోరిడిసి అడిగినారంట గూడా.. 'మాకేయి సామీ కాసుల'ని. 'లేదు.. మీకిచ్చేకి మావల్ల గాదు. మేమియ్య..' అని పంపకాలోల్లు మూటలు ఎనక్కి దాచుకున్నారంట. ఇంకేముండాది. అగ్గిమీద గుగ్గిలమైపొయ్యినారు పక్కింటోల్లు. ప్రెచారంలో తిరగతా వుండే ప్రెతిపచ్చమోల్లకు ఆడినింకానే ఫోన్లు కొట్టినారు. 'మీరేం మనుషులప్పా.. ఇక్కడ అధికార పార్టీవోల్లు కాసులు పంచేస్తావుంటే అక్కడ ఎర్రోల్లలా ఉత్తి చేతులతో తిరిగతా వుండారు? రాండి.. రాండి వొచ్చి ఈ కాసుల పంపకాలను అడ్డుకోండి' అంటూ కొంపలు మునిగిపోయేటట్టు చెప్పినారంట. ఇదేదో తేడాగా ఉండాదని, ఆ పంపకాల గుంపు నాయకుడు బైపాస్ రోడ్డులోని బాబునగర్‌కు చెందిన తన మనుషులను ఒగ యాపైమందిదాకా పిలిపించేసినాడంట. ఒకేల ప్రెతిపెచ్చమోల్లు గొడవకు దిగితే, తొడగొట్టి బరిలో దూకడానికి తయారైపొయ్యినారంట. మజ్జలో ఓల్ల పార్టీ నాయకులనింకా ఫోన్లు వొచ్చినాయి. 'ఒరేప్పా.. ఇది మన టైం గాదురాప్పా. ప్రెతిపెచ్చమోల్లకు మీరు కాసుల మూటలతో దొరికినారంటే పెంటపెంట చేసేస్తారు. వోల్లొచ్చేలోపల మీరు బిరీన లగెత్తుకోని ఆడినింకా పారిపోండి.' అని ఆ ఫోను కొట్టిన నాయకులు సలహా ఇచ్చినారంట. అంతే.. ప్రెతిపెచ్చమోల్లు వొచ్చేసరికి అక్కడ ఒక్క పిట్ట ఉంటే ఒట్టు. 'గడపదాకా వొచ్చిన కాసులకు మోకాలడ్డినారు గదే. మీ కాపురాలు గూలా?' అంటా మొదటింటోల్లు మెటికలు ఇరస్తావుండారంట. - కుప్పం

● ఇదీ సంగతి

సినిమా షో.. రద్దు



ఎన్నికల ప్రభావం సినిమా థియేటర్ల మీద స్పష్టంగా కనిపిస్తోంది. ప్రేక్షకులులేక గురువారం చిత్తూరు నగరంలోని కొన్ని థియేటర్లలో మార్నింగ్ షోలను రద్దు చేశారు. ఎన్నికలయ్యే వరకు పెద్ద హీరోల సినిమాలను విడుదల చేయకుండా వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయా థియేటర్లలో చిన్న హీరోల సినిమాలు నడుస్తున్నాయి. పోలింగ్ తేది సమీపిస్తుండటం.. చాలామంది ప్రచారాల్లో బిజీగా ఉండటంతో థియేటర్లకు వచ్చేవారు లేకుండా పోయారు.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి